ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 08, మార్చి 2025 16 పేజీలు





## బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం

- ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది

- 38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్

2వ పేజీలో...

# అన్నింటా.. ఆమె..

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ప్రభాతవార్త : నేటి సమాజంలో మహిళలు నిర్ణయాత్మక శక్తిగా ఎదుగుతున్నారు. వివిధ రంగాలలో తమదైన శైలిలో రాణిస్తున్నారు. అంద వచ్చిన అవకాశాలను వినియోగించుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధిస్తున్నారు. పురుషులతోపాటు విద్య, వ్యాపార, రాజకీయ, ఉద్యోగ రంగాలలో సమానంగా పోటీ పడుతున్నారు. కొన్ని రంగాల్లో పురుషుల కంటే ముందు వరుసలోనే ఉన్నారు. ఒక రకంగా మహిళా యుగమని చెప్పవచ్చు. మహిళలు అన్నింటిలో ప్రాతినిధ్యం చూపిస్తే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రభుత్వాలు మహిళలకు వివిధ పథకాలలో ప్రధాన ప్రాతినిధ్యం కల్పిస్తుంది. పొదుపు సంఘాలు వివిధ పథకాలను ఉపయోగించుకుంటూ ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తున్నారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు కుట్టడం, విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులుగా మహిళలు ముందు వరుసలో ఉండటం, రాజకీయాల్లో పోటీ చేస్తూ వివిధ పదవులను అధిరోహిస్తూ ఎక్కడ తాము తక్కువగా లేమని నిరూపిస్తున్నారు. ముందు ముందు మరింత నిర్ణయాత్మక శక్తిగా ఎదిగి శాసించే పరిస్థితికి వస్తారనేది జరుగుతున్న పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.





- అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు
- మహిళా చట్టాల అమలుకై పోరాటం
- 1975 నుండి నిర్వహిస్తున్న మహిళా దినోత్సవం
- నేడు మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు
- నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనాదిగా మహిళలు తమ సంపూర్ణ శక్తి సామర్థ్యాలను కుటుంబాలకు తద్వారా సమాజానికి అందిస్తున్నారు. వారి సేవలను వెలకట్టలేని పరిస్థితి. సేవలను కొలిచే కొలమానం ఉండదు. మహిళా చట్టాలు ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో అమలు జరగడం లేదు. దీంతో మహిళలు నష్టపోతున్నారు. చట్టాలు పకడ్బందీగా అమలు జరగడం లేదు. రాజ్యాంగం లోని 14, 15 అధికరణలు పురుషులతోపాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పటికీ ఆచరణలో కార్యరూపం దాల్చడం లేదు. సామాజిక రాజకీయ కారణాలతో పలు చట్టాలు అమలు చేయలేక ప్రభుత్వాలు ప్రేక్షక పాత్ర వహించాల్సి వస్తుంది. టెక్నాలజీ వినియోగం పెరగడంతో మహిళలు పలు రంగాల్లో రాణిస్తున్నారు. చంద్రయాన్ 3 ప్రాజెక్టులో వందమందికి పైగా మహిళా శాస్త్రవేత్తలు పనిచేశారు. 2018లో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మహిళా శాస్త్రవేత్తల పథకం మంచి ఫలితాలు ఇచ్చింది. 2000 మంది మహిళా శాస్త్రవేత్తలు చేసే పరిశోధనలకు



15వ పేజీలో...

# ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా.. అమలు చేయాలి

- పంటలు ఎండిపోకుండా సాగునీటి సరఫరా చేయాలి
- మంజూరైన పనులను గ్రౌండ్ చేయాలి
- రిటైనింగ్ వాల్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి
- మద్దులపల్లిమార్కెట్ పనులు వేగవంతం చేయాలి
- ప్రత్యేక కార్యాచరణతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం

కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) : ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7 – ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అర్హులు మాత్రమే మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా

# స్థానిక సంస్థల పోరులో స్థానికేతరుల "పంచాయతీ"

-స్థానికులకే పట్టం కట్టాలని సారపాక వాసులు కంకణం

-వర్గ పోరుతో నెగ్గలేని ఐటీసీ ఎన్నికలే ప్రధాన సాక్ష్యం

9వ పేజీలో...



## అన్నింటా.. ఆమె..

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్ర ప్రభుత్వము నిధులు అందిస్తుంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెంచేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం 200001 లో జరిగిన పరిశోధనలలో 13 శాతంగా ఉన్న మహిళల వాటా ప్రస్తుతము 30 దాటింది. మహిళల భద్రతకు వారిపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మహిళల భద్రత విషయంలో అత్యంత ప్రమాదకర దేశాల జాబితాలో భారతదేశం ఐదవ స్థానంలో నిలిచింది. రాజకీయ రంగాలలో కూడా మహిళలకు 33 రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వము మహిళలకు లోక్సభ శాసన సభల్లో పోటీ చేసేందుకు 33 శాతం బిల్లు ప్రవేశపెట్టి అమలు చేసిన సంగతి తెలిసిందే. మహిళలు తమ హక్కులన్నీ ఉద్యమాలు పోరాటాల ద్వారానే సాధించారు. మహిళల భాగస్వామ్యం పెరిగితేనే దేశ రాజకీయాల స్వరూపం మారుతుంది. ఎన్నో అవాంతరాలను అధిగమించి జీవన గమనంలో కొత్త పుంతలు తొక్కింది. 1909 ఫిబ్రవరి 28న యూఎస్ఏ న్యూయార్క్ నగరంలో అమెరికన్ సోషలిస్ట్ పార్టీ జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంది. కార్మిక కార్యకర్త థెరీసా మల్కే ఇల్ నగరంలోని రెడీమేడ్ గార్మెంట్స్ కార్మికులపై జరుగుతున్న అణిచివేతను ఖండిస్తూ ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. దీని ప్రాముఖ్యతను చూసి ముగుతులైన అమెరికన్ సోషలిస్టు నాయకులు మహిళా దినోత్సవాన్ని ఎందుకు జరుపుకోవాలో చెప్పారు. ఈ నేపథ్యంలో 1975, 1977 లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఐక్యరాజ్యసమితి నిర్వహించింది. సమస్త సంబరాలు ప్రారంభించి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది. మహిళలు హక్కులను కాపాడి వారు శాంతియుతంగా జీవించేందుకు చర్యలు తీసుకోవాలని కట్టుబడింది. మహిళా దినోత్సవం రోజున వివిధ రంగాల్లో విజయం సాధించిన మహిళలను గుర్తించి వారిని గౌరవిస్తారు. సాంఘిక రాజకీయ సాంస్కృతిక కార్యక్రమాల్లో పురుషులు మహిళలు సమానమని చెప్పటమే ఈ దినోత్సవ ఉద్దేశం. మహిళా దినోత్సవం రోజు రంగుల దుస్తులు ధరిస్తారు. ఎక్కువగా ఆకుపచ్చ తెలుపు రంగుల వస్త్రాలను ధరిస్తారు. ఆకుపచ్చ రంగు హామీని ఇస్తుంది. తెలుపు స్వచ్ఛతకు సూచనగా ధరిస్తారు. ఎందరో మహిళలు తమ హక్కుల కోసము చేసిన పోరాటం ఫలితంగానే అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి పునాది పడింది. 1908 సంవత్సరం అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో మహిళా కార్మికులు తమ హక్కుల కోసం తొలిసారి గలమెత్తి పోరాడారు. వారి పోరాటాన్ని గుర్తించిన జర్మన్ మహిళ ఉద్యమ నాయకురాలు క్లారా జట్కిన్ 1910 సంవత్సరంలో మహిళా దినోత్సవం చేయాలని ప్రతిపాదించారు. 1911 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుతున్నారు. 1975లో మార్చి 8వ తేదీన ఐక్యరాజ్యసమితి అధికారికంగా ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరపాలని ప్రతిపాదించింది. నాటినుండి ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. మహిళా దినోత్సవం రోజు తెలంగాణ రాష్ట్రంలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేక సెలవు ప్రకటించారు. 2022 మార్చి 8న తెలంగాణ ప్రభుత్వము సెలవు ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మహిళా దినోత్సవం రోజున మహిళఉపాధ్యాయులను సన్మానిస్తారు. మహిళా ఉద్యోగులను కూడా సన్మానించి దినోత్సవం ప్రాధాన్యతను తెలియజేస్తారు.. విద్యార్థులకు పలు పోటీలను కూడా నిర్వహిస్తారు. దేశ చరిత్రను పరిశీలిస్తే ఎంతో మంది మహిళలు ప్రధాన మంత్రులుగా, ముఖ్యమంత్రిగా, లోక్సభ స్పీకర్లు, రాష్ట్రపతులు, శాస్త్రవేత్తలు గా పనిచేసిన విషయాలు తెలుస్తాయి. వారిని ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ముందుకు వెళ్తున్నారు. జీవితంలో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ అగ్రభాగాన నిలుస్తున్నారు. మహిళా శక్తిని తక్కువ అంచనా వేయవద్దని నిరూపిస్తున్నారు. విద్యాసంస్థల్లో 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలను పరిశీలిస్తే బాలికలే ముందు వరుసలో ఉంటున్న సంగతి తెలిసిందే. రోజురోజుకు నేటి సమాజంలో మహిళలు ముందు వరుసలో దూసుకెళ్తున్నారు. హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి తమ వంతు బాధ్యతగా పోరాటాలు చేస్తున్నారు. నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

(మొదటి పేజీ తరువాయి..)

సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలనకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు మరియు పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసే దరఖాస్తులు పరిశీలన చేపట్టాలన్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లిస్టులను తయారు చేయాలని ఆదేశించారు. నివేదికలు ఆమోదం పొందిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎల్ వన్ లో అర్హత లేని వారిని పరిశీలించి తొలగించాలని, తొలగించడానికి గల కారణాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కు అర్హత కలిగి ఉండి ఎల్ వన్ జాబితాలో పేరు రాని అర్హుల పేర్లను కూడా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎల్ టు మరియు ఎల్ త్రీ లో పేర్లు పొందుపరచడానికి గల కారణాలను కూడా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో తండ్రికి పేరు వచ్చి పెళ్లి అయిన కొడుకు దరఖాస్తు చేసిన అర్హత ఉండి జాబితాలో రానటువంటి దరఖాస్తులను కూడా పరిగణలోనికి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తండ్రి పక్క గృహంలో నివసిస్తూ వివాహం అయిన కొడుకు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు అర్హత కలిగి ఉంటే అటువంటి వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. ఎల్ వన్ అంటే శాశ్వత ఎలిజిబిలిటీ లిస్ట్ అని అయినా స్పష్టం చేశారు. ఎంపీడీవోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హత లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో జాబితాలో రాకుండా చూడాలని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం

**కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:** పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని, అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతోపాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళన కరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు. సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి.సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం(పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎంలు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్, లేఅవుట్స్ క్రమబద్ధీకరణపై ప్రిన్సిపల్ సెక్రటరీ వీసీ

### – పాల్గొన్న కలెక్టర్ జితేష వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7 – ప్రభాతవార్త:**

శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుండి ఎల్ఆర్ఎస్, లేఔట్స్ క్రమబద్ధీకరణపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిశోర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి బుద్ధప్రకాష్ జ్యోతి, అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఎల్ ఆర్ ఎస్, అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం తీసుకున్న ఈ పథకం ద్వారా ప్రజలకు లబ్ది ఇచ్చే విషయంపై అవగాహన కల్పించి క్షేత్రస్థాయిలో పూర్తి ప్రచారం నిర్వహించి, 25 సబ్సిడీ పై విస్తృత ఏర్పాట్లు చేయాలని సూచించారు, జిల్లాలో మున్సిపల్ పరిధిలో గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక హెల్ప్ డేస్కులు ఏర్పాటు చేయాలన్నారు, లబ్దిదారులు డాక్యుమెంట్ రైటర్లు, సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు, ఫీజు కట్టిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రొసీడింగ్ కాపీలు చేయాలన్నారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత ,మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలి

### – మహిళా దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7 – ప్రభాతవార్త:** మహిళల సమానత్వం అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని, ఇంట్లో మగ పిల్లలను, ఆడపిల్లలను సమానంగా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో తెలంగాణ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు గా మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు .అనంతరం సమావేశంలో



కలెక్టర్ మాట్లాడారు... ముందుగా మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సమానత్వం మన ఇంటి నుండే ప్రారంభం కావాలన్నారు. ఇంట్లో ఆడపిల్లలను, మగ పిల్లలను సమానంగా చూడాలని సమానంగా చదివించాలని సూచించారు. సమాజంలో మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యమని వారిని అన్ని రంగాలలో పురోగమించేలా చేయడమే ప్రభుత్వ సంకల్పం అన్నారు . మహిళలు అన్ని రంగాలలో పురోగమించడమే అసలైన అభివృద్ధి అన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా, ఉపాధి ,రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని సూచించారు. చదువే మహిళా సాధికారతకు ప్రధాన ఆధారం అని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగును ఇస్తుందని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛను ఇస్తూ మంచి విద్యను అందించాలని కలెక్టర్ సూచించారు. కేజీబీవీ , గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో చదువుతున్న బాలికల భవిష్యత్తు కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లితండ్రులు మగ పిల్లలకు మహిళలను గౌరవించే విధంగా విలువలు నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ,ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ మహిళల సంఖ్య ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగం చేయాలంటే కుటుంబ సభ్యులకు ప్రోత్సాహం చాలా అవసరం అన్నారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ ఉద్యోగులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈఓ నాగలక్ష్మీ, టీ డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, డి ఎస్ఓ రుక్మిణి, టీ జి సెక్రటరీ రాణి, టీజీ ప్రెసిడెంట్ వెంకట పుల్లయ్య, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ రామారావు, సెక్రటరీ భార్గవ్, విజయలక్ష్మీ, మహిళా సంఘాల నాయకురాలు ఉష, నందిని, కార్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి పండితాపురంలో జాతర



*కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శనివారం నుండి 4రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయ బద్ధంగా నిర్వహించనున్న పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణం,జాతర ను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రామ పెద్దలు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా శివాలయం ప్రాంగణంలో చేసిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... గ్రామంలో రాజకీయ వర్గాలకు అతీతంగా పెద్దలంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు.ప్రతి ఏటా మహాశివరాత్రి తర్వాత 9రోజులకు పండితాపురం గ్రామంలో అనాది నుండి శివాలయంలో రామలింగేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించబడుతుందని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడలి తీర్దాల జాతర తర్వాత అతిపెద్ద జాతర గ్రామంలో జరుగుతుందని, ఈ జాతరలో దాదాపు 4,5జిల్లాల నుండి దాదాపు 50వేల మంది భక్తులు పాల్గొంటారని, సాంస్కృతిక కార్యక్రమాలు, ఊరేగింపు కార్యక్రమాలతో జాతర ఘనంగా నిర్వహించబడుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సుగంధం రామలింగేశ్వరశర్మ, బానోతు నర్సింహానాయక్, మేకపోతుల మహేష్, అంబటిపూడి వెంకటయ్య, మేకల మల్లిఖార్జునరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, భూక్యా నాగేంద్రబాబు నాయక్, పాటిబండ్ల ప్రసాద్, దొడ్డ వేణు, జన్నారపు లింగయ్య, పసుమర్తి సత్యం, అంబడిపూడి శ్రీనివాసరావు, బత్తుల ఉపేందర్, శీలం పుల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, గాడిపల్లి సైదులు, దొడ్డ మల్లేష్, దండగల దేవేంద్ర,అయితనబోయిన సత్యం, బానోత్ భీముడు, బత్తుల వీరబాబు, బత్తుల నాగరాజు, చల్ల మల్లయ్య, మొగిలి శ్రీను, బోడ శ్రీను, శబరినాథ్, దొడ్ల నాగేశ్వరరావు, జలగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి
## ఐపీఎల్ అంతర్జాతీయ క్రికెట్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప...

*కోదాడ, మార్చి 7, ప్రభాతవార్త:*



విద్యార్థులు కష్టపడి చదివి తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నెరవేర్చాలని ఐపీఎల్ క్రీడాకారుడు బండారు అయ్యప్ప అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసే కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా సనా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుంచి తమ లక్ష్యాన్ని ఏర్పరచుకొని , సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు తమపై ఎన్నో కలలను కంటారని వాటి సాకారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం బండారు అయ్యప్పను శాలువా పూలబోకెతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎండి నౌమన్, ప్రిన్సిపాల్ నాగ ప్రసాద్, క్రికెట్ క్రీడాకారుడు లాజర్ కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సాధికారత అవసరం

*నడిగూడెం, మార్చి 7, ప్రభాతవార్త:*
మండలంలోని కరివిరాల మోడల్ స్కూల్లో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ వీరశేఖర్ తదితర ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం. సాయి ఈశ్వరి మాట్లాడుతూ మహిళలను గౌరవించడం అందరి బాధ్యత అని మహిళా సాధికారత దేశానికి అవసరం అన్నారు.

## మానవతా విలువలపై అవగహన సదస్సు



*ఖమ్మం మార్చి 7 ప్రభాతవార్త*
కిన్నెక నర్సింగ్ కాలేజీలో ఆకాంక్ష ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం విధ్యార్జునులు మానవత విలువలపై అవగహన సదస్సు ను నిర్వహించారు. అన్నం ఫౌండేషన్ నిర్వహాకులు అన్నం శ్రీనివాసరా వు ముఖ్య అతిధిగా మాట్లాడుచూ ఈ సమాజంలో ఆడవారి పాత్ర ఎంతో అమూలమైనదని ప్రతి బిడ్డ చక్కగా చదువుకొని సమాజానికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు.. జిల్లా కాంగ్రెస్ నాయకురాలు ప్రతిభారెడ్డి మాట్లాడుతూ మనం ఎంత ఎదిగినా వదిగి ఉండాలని, తల్లి దండ్రులను, గౌరవించి.వారికి సమాజంలో గొప్పపేరు తీసుకురావాలని పిల్లలకు సూచించారు. ఆకాంక్ష ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ వంగూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ,ప్రీతమ్ (టిఛర్),అశ్వని కిన్నెర కాలేజ్ డైరెక్టర్) పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావంతో ముందుకు సాగాలి...



*కామేపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలతో ముందుకు సాగాలని, పేద ప్రజలకు సేవ చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపు నిచ్చారు.అమ్మ భగవాన్ పుట్టినరోజు సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామంలో ఖమ్మం జిల్లా అమ్మ భగవాన్ల డీవోటీ రత్నాదేవి,బానోతు నర్సింహానాయక్, కస్తూరీభాయిల ఆధ్వర్యంలో శుక్రవారం పేదలకు అన్నదానం నిర్వహించారు.దుస్తులు పంపిణీ చేశారు.అనంతరం మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జ్ఞానం అలవర్చుకోవాలని తమ తల్లిదండ్రులను ప్రేమించాలని కోరారు.ప్రజలకు సేవ చేస్తే భగవంతుడు అన్ని పనుల్లో అండగా ఉంటాడని అన్నారు.ప్రతి పనిని ప్రారంభించే ముందు భగవంతుడిని స్మరించి ఆ సంకల్ప బలంతో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దంపతులు బానోత్ నర్సింహా నాయక్,కస్తూరిభాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లిఖార్జునరావు, చల్ల మల్లయ్య, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య, జన్నారపు లింగయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు,బండి ఎల్లయ్య, జలగం శ్రీను, పల్లె ఉపేందర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు



*మునగాల మార్చి 7 ప్రభాతవార్త*
నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ప్రతిభను ప్రదర్శిస్తూ పురుషులకు దీటుగా రాణిస్తున్నారని సాయి గాయత్రి విద్యాలయ ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్ అన్నారు. ఈనెల 8న శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక సాయి గాయత్రీ విద్యాలయ లో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. బోధనేతర మహిళ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధి పురోగమనం మహిళ చేతుల్లోనే ఉన్నదని, అలాంటి మహిళ నేడు విద్యా ఉద్యోగ వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధిస్తూ తమకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటున్నారని అన్నారు.

## నేరాలు-దారుణాలు

## పిల్లల సామర్థ్యాల పరిశీలనకు సర్వే....



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 7 - ప్రభాతవార్త:*
పిల్లలలో మౌలిక భాష మరియు గణిత అభివృద్ధి ప్రక్రియ ద్వారా సాధించిన ఫలితాలను అంచనా వేయటానికి రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ శాంపిల్ సర్వే చేయనున్నారు. ఈ సర్వే ఈనెల 10వ తేదీ నుండి 12 వ తేదీ వరకు జిల్లాలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ, లోకల్ బాడీ పాఠశాలల్లో జరగనుంది. దీనికై ఇప్పటికే 55 మంది క్షేత్ర పరిశీలకులను గుర్తించి రేపటినుండి అనగా ఆరో తేదీ నుండి రెండు రోజులపాటు కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణ కేంద్రంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సర్వేలో భాగంగా రెండవ తరగతి విద్యార్థులలో తెలుగు, ఆంగ్లము మరియు గణితము లలో సామర్థ్యాలను పరిశీలించి ఒక అంచనాకు వస్తారు. ఈ సర్వే మొత్తం "టాన్జరిన్" అనే మొబైల్ యాప్ ద్వారా జరుగుతుంది. ఈ మొబైల్ యాప్ ను వినియోగించే విధానం, దీని ద్వారా పిల్లలను పరీక్షించే విధానాలపై క్షేత్ర పరిశీలకులకు రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి తెలిపారు. ఎన్నిక చేసిన 50 పాఠశాలలలో రెండవ తరగతి చదువుతున్న విద్యార్థులలో ప్రత్యేక విధానం ద్వారా 8 మంది పిల్లల్ని ఎన్నిక చేసి వారికి మాత్రమే పరీక్ష నిర్వహించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఫలితాలను విశ్లేషించడం జరుగుతుంది. ఈ సర్వే కార్యక్రమానికి సమన్వయకర్తగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్ వ్యవహరించనున్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 7 - ప్రభాతవార్త:*
అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భగా శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కొత్తగూడెం మండలం, భద్రాద్రి జిల్లా నందు పని చేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలు, ఇతర మహిళా సిబ్బందిని ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు సన్మానించారు. మహిళలను విధిగా గౌరవించాలని,మహిళలు లేనిదే సృష్టి లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం.ప్రభుదయాల్ ఉద్ఘటించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

*వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:*



వ రా ం ్ ు ్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాప ్కులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన రావు దంపతుల 26వ వివాహ వార్షికోత్సవ వేడుకలను వృద్ధాశ్రమం నందు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వైరా మండలం గొల్లపూడి గ్రామం నందు వృద్ధుల విశ్వస వసతి గృహంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈస ందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ వృద్ధులు మన వారసత్వ సంపదని, తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచే వృద్ధులను గౌరవించడం, ఆదరించండం నేర్పాలని సూచించారు. సామాజిక బాధ్యతతో సేవా గుణం కలిగి ఉండాలని, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని, నిరాశ్రయులైన వృద్ధులకు చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, గొల్లపూడి వృద్ధుల విశ్వాస వసతి గృహం ఇంచార్జి పాల్, జ్యోతి, లక్ష్మి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం కోర్టు న్యాయమూర్తి శివనాయక్ వినూత్న తీర్పు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ శుక్రవారం వినూత్న తీర్పు ఇచ్చారు. భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, బూర్గంపాడు పోలీసుస్టేషన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ముద్దాయిలకు జరిమానాతో పాటు కమ్యూనిటీ సర్వీస్‌లో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటమని ఆదేశించారు. అదేవిధంగా న్యాయమూర్తి శివనాయక్ సైతం మొక్కలు నాటి పర్యావరణంపై తనకున్న మక్కువను చాటుకున్నారు. జడ్జి శివనాయక్ తీర్పు పట్ల పలువురు పర్యావరణ ప్రేమికులు హర్షం వ్యక్తం చేశారు.



## మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

### -పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై దాడులు, పరువు హత్యలు వరకట్నచావులు జరగడం దారుణమైన విషయమని వీటిని ప్రగతిశీల శక్తులు ఖండించాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరణించుకొని శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో మునిగల మహేశ్వరి అధ్యక్షతన మహిళా సమావేశం జరిగింది. మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్నా మహిళలను కాపాడలేకపోతున్నాయనివ రాజ్యాంగం కూడా కాపాడ లేకపోతుందని కల్పన ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం మహిళల ఎడల మరింత దారుణమైన పరిస్థితిలోనికి నెట్టాలని ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. స్త్రీలు స్వేచ్ఛ స్వతంత్ర సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె.రంగారెడ్డి, పీవోడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సరోజిని, శారద, కుమారి ,శాంతమ్మ ,కృష్ణవేణి , చినతల్లి, దాసరి సాయన్న, మునిగల శివ , పాలెం చుక్కయ్య. తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

### -ఎంపీడీవోకు సీఐటీయూ వినతి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గంపాడు ఎంపీడీవోకి సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. పంచాయతీ కార్మికుల సమస్యలను గుర్తించి గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసిందని, కానీ రెండు నెలలు గడుస్తున్న ప్రభుత్వం ఇచ్చిన రెండు నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే అంతవరకు ప్రభుత్వం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పాండవుల రామనాథం, కో కన్వీనర్ గుంటక కృష్ణ, రైతు సంఘం మండల నాయకు కే.నాగేశ్వరరావు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యూఎఫ్‌బీయూ ప్రదర్శన

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

బ్యాంకుల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా, బ్యాంకు లలో 5 రోజుల పని దినాలు అమలు చేయాలని, బ్యాంకులలో ఎక్కువ గా రిక్రూట్మెంట్ జరపాలని యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో మార్చి 24, 25 దేశవ్యాప్త సమ్మెకు దిగుతామని శుక్రవారం యూఎఫ్‌బీయూ భద్రాచలం కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ రీజినల్ సెక్రటరీ యం.మల్లా రెడ్డి, ప్రవీణ్, రాజేష్, గౌతమి, శ్రీకాంత్, మోహిని, రాంబాబు పాల్గొన్నారు.



## మహిళలు లేని మహిని ఊహించలేం.. బెక్కంటి

### -నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో మహిళలకు లేడీ లెజెండ్ 2025 అవార్డ్స్ ప్రధానోత్సవం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలోని 20 మంది మహిళలకు శుక్రవారం సాయంత్రం లేడీ లెజెండ్ 2025 అవార్డుల ప్రధానోత్సవంతో ఘన సన్మానాన్ని నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల సీతారాంపురం లో శుక్రవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. మహిళలు లేని మహిని ఊహించలేమని అన్నారు. మహిళా లేకపోతే సమాజం జీవం లేని దేహము లాంటిదని అభిప్రాయం వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాంప్లెక్స్ పరిధిలోని 24 పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో 20 మంది మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారికి లేడీ లెజెండ్ అవార్డులను ప్రధానం చేసి, అనంతరం ఆటల్లో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధాన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు వంశీమోహన్, శ్రీనివాస్, రమేష్, సీతారాం, సీతారాంపురం గ్రామ కార్యదర్శి బెక్కంటి మాధవి లేడీ లెజెండ్ అవార్డు గ్రహీతలు ఆశాలత, పుష్ప శ్రీ, సుజాత 24 పాఠశాలల మహిళా ఉపాధ్యాయనీలు, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవపేతంగా రుక్మిణి సమేత వేణు గోపాలుని కళ్యాణం

భద్రాచలంకల్చరల్, మార్చి 8 , ప్రభాతవార్త:



భద్రాచలం లో శ్రీకృష్ణ దేవాలయంలో, రుక్మిణి సమేత వేణుగోపాల స్వామి వారి కల్యాణ మహోత్సవం శ్రీ కృష్ణ దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు అభిషేకం, ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు .సాయంత్రం 5:30 నుండి 7:00గంటలకు కళ్యాణం మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ ఛైర్మన్,బొల్లి వెంకట రాజు,నిర్వాహకులు మల్లెల సత్యనారాయణ, కమిటీ సభ్యులు, పదిలం శ్రీను, కనక రాజు, రామకృష్ణ,సాంబ, శ్రీరామ్,తుపాకుల శ్రీను,పద్మావతి, వెంకటేశ్వరరావు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## రామయ్య సేవలో పోస్టల్ శాఖ ఉన్నతాధికారిణి వీణకుమారి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం ఇండియన్ పోస్టల్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ (జనరల్) డా.వీణకుమారి దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈమెకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమొంటో, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## నారీరత్న అవార్డుకు ఎంపికైన మరింగంటి పద్మ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



ఈ నెల 9వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకమైన సాహితీ, సాంస్కృతిక, సేవా సంస్థ శ్రీశ్రీ కళావేదిక విజయవాడలో ఆమెకు వందనం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ వివిధ రంగాలలో ప్రతిభగల మహిళామణులను నారీరత్న అనే అవార్డుతో సత్కరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ డా. కత్తిమండ ప్రతాప్, జాతీయ మహిళా అధ్యక్షురాలు చిట్టే లలిత ఆహ్వానాన్ని మరింగంటి పద్మ అందించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నారీరత్న అవార్డును అందుకుంటున్న సందర్భంలో ప్రతిభకల మహిళలను సత్కరిస్తున్న శ్రీశ్రీ కళావేదికకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ భూములను కాపాడండి

### -మండల తహసిల్దార్‌కు బీఎస్పీ వినతి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డును ఇటీవల కాలంలో కొందరు దుర్మార్గులు దొంగతనంగా తొలగించారని,అట్టి బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలని స్థానిక తాసిల్దార్ కు బీఎస్పీ చర్ల మండల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొండ కౌశిక్ మాట్లాడుతూ ..ఈ విషయాన్ని ఇప్పటికే 2 సార్లు స్థానిక తహశీల్దార్ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. హెచ్చరికబోర్డును ప్రభుత్వ అధికారులు తక్షణమే ఏర్పాటు చేసి ప్రభుత్వ సంపదను అక్రమార్కుల పట్ల లూటీ కాకుండా కాపాడాలని కోరారు. హెచ్చరిక బోర్డును తొలగించిన సదర వ్యక్తులపై తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని ఎడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలాలను కాపాడుకునేందుకు ఉద్యమానికి పునుకుంటాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, నరసింహారావు,సృజన్, రమేష్,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ రవన్న వర్ధంతి సభ ను జయప్రదం చేయండి

జూలూరుపాడు, మార్చి 7 – ప్రభాతవార్త:



విప్లవ కమ్యూనిస్టు యోధుడు సిపిఐ ఎంఎల్ వ్యవస్థాపకులు, ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి రవన్న వర్ధంతి సభ గోడ ప్రతులను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... 1969 లో డిగ్రీ చదువు ను వదిలి రాయల సుభాష్ చంద్రబోస్ ఎస్. ఎఫ్ లో కామ్రేడ్ బత్తుల వెంకటేశ్వరరావు తో పనిచేస్తూ ఆ తర్వాత 1970... 72 ప్రాంతం నాటికి రహస్యం జీవితంలోకి వెళ్ళాడని,50 సంవత్సరాలు పాటు రహస్య జీవితం గడుపుతూనే 2016 మార్చి 9న బ్రెయిన్ స్ట్రోక్ గురై అమరులయ్యారని ఆయన అన్నారు. పార్టీలో 1980 నుంచి కామ్రేడ్ డీవీకే. వి.వి. రవన్న కలిసి అతివాద, మితవాద అవకాశవాద రాజకీయ పందాలకు వ్యతిరేకంగా అంతర్గత పోరాటం చేశారని, సరైన ప్రజా పంథా కోసం. విప్లవ ఉద్యమాన్ని సరైన దిశలో నడిపేందుకు అవసరమైన వ్యూహం ఎత్తుగల్ల కోసం కూడా అంతర్గత పోరాటం నడిచిందని,ఈ అంతర్గత పోరాటంలో కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ దృఢంగా నిలబడ్డాడరని ఆయన అన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మెజార్టీ ఉద్యమాన్ని తమ వెనుక నిలబెట్టుకోవడమే కాకుండా, రాష్ట్రంలో ప్రజాపంథాకు రాజకీయ సైదాంతిక నిర్మాణ గుర్తింపును తెచ్చారని కొనియాడారు.కామ్రేడ్ రవన్న నిబద్ధతగల. నిర్మాణ దక్షత గల అంకితభావం గల నమ్మిన రాజకీయ సైద్ధాంతిక విశ్వాసాలను అమలు చేసిన గొప్ప విప్లవకారుడని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ, మండల నాయకులు రాయల సిద్దు, కల్లోజి నరేష్, సేవ్య రమేష్ జగన్నాథం,తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తారీకు ఐటిఐ అప్రెంటిషిప్ మేళను సద్వినియోగం చేసుకోవాలి

రుద్రంపూర్, మార్చి 7 – ప్రభాతవార్త:



కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐ నందు అప్రెంటిషిప్ ల కోసం టాటా అడ్వాన్స్ సిస్టం హైదరాబాద్, మేధా సర్వో డ్రైవ్ హైదరాబాద్ ,ఎల్ అండ్ టి హైదరాబాద్, ఆర్ టి సి, బిఈ ఎల్ వంటి వివిధ కంపెనీలతో రుద్రంపూర్ ప్రభుత్వ ఐటిఐ లో అప్రెంటిస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటిఐ ప్రిన్సిపాల్ తెలిపారు. ఐటిఐ ఫిట్టర్ ఎలక్ట్రిషన్, వెల్డర్, టర్నర్ ,మెషినిస్ట్, మోటార్ మెకానిక్ ,డీజిల్ మెకానిక్ అప్రెంటిషిప్ ట్రేడ్లలో ఎంపిక చేసి అప్రెంటిస్ షిప్ కి తీసుకుంటారు. ఉదయం 9 గంటలకు కొత్తగూడెం గవర్నమెంట్ ఐటిఐ వద్దకు, ఐటిఐ పాసై ఉండి అర్హత గల అభ్యర్థులు సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, బయోడేటా ఫామ్, 6 ఫోటోలు వెంట తీసుకొని రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి , పరిసర ప్రాంతాలతోపాటు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న ఐటిఐ పాసైన పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటిఐ నోడల్ ఆఫీసర్ రమేష్ గారు తెలుపుతూ సింగరేణి లో గాని, గవర్నమెంట్ లో గాని, ప్రవేట్ కంపెనీస్ లో గాని అప్రెంటిషిప్ చేసిన అన్ని సమానమని తెలిపారు.ఈ సందర్భంగా ఐ టి ఐ నోడల్ ఆఫీసర్ రమేష్ ని కలిసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఐటిఐ అప్రెంటిషిప్ జరగనున్న ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు.

## బ్యూటీపార్లర్‌ను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

కొత్తగూడెం టౌన్, మార్చి 7 – ప్రభాతవార్త:



మున్సిపాలిటీ పరిధిలిఓని మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళాశక్తి పథకం కింద 30వ వార్డు మధురబస్తీలో బ్యూటీ పార్లర్‌ను మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి ప్రారంభించారు. యూనిట్‌కి రూ.5 లక్షలు ఎస్‌బీఐ బ్యాంకు నుంచి రుణం మంజూరు చేయడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆర్థికంగా స్వాతంత్ర్యం సాధించాలని, అలాగే ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సీఎం కోరిక మేరకు మరింత గ్రూప్ సభ్యులకు రుణాలు మంజూరు చేసి వారిని ఆర్థిక అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ మేనేజర్ రవికుమార్, డీఎంసీ రాజేష్, స్త్రీనిధి ఆర్‌ఎం శ్రీనివాస్, టీఎంసీ వెంకటేశ్వర్లు, సీవోలు మౌలాల్, సరిత, శాంతకుమార్‌లు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

చుంచుపల్లి, మార్చి 7 – ప్రభాతవార్త:



జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుజాతనగర్ పరిధిలో గల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఉప కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ సెంటర్లో అందుతున్న ఆరోగ్య సేవలపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య సేవలు అందించాలని సమయపాలన పాటించాలని బీపీ షుగర్ మందులు పంపిణీ చేయాలని 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఎన్‌సీడీ స్క్రీనింగ్ చేయాలని ఆదేశించారు నిక్షయ్ శివిర్ 100 రోజుల టీబీ స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా మీ గ్రామంలో అనుమానిత రోగుల నుంచి నమూనాలను సేకరించాలని తెలియజేశారు బాబు క్యాంప్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌క్యూఏఎస్ ప్రమాణాల ప్రకారం ఆరోగ్య సేవలు అందిస్తారని బాబు క్యాంపు ప్రజలు ఆరోగ్య సేవలు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన, హెచఈవో రాంప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ శ్రావణి, ఏఎన్‌ఎం సుజాత, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎస్పీగా కొత్తగూడెం ఓఎస్డీకి పదోన్నతి

**- బదిలీపై వెళ్తున్న ఓఎస్డీ పరితోష్ పంకజ్**

కొత్తగూడెం క్రైం, మార్చి 7 – ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలను శుక్రవారం నిర్వహించారు. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు, ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం స్థాన చలనం అయింది. మిగిలిన 14 మంది ఎస్పీలకు బదిలీలు జరిగాయి. కొత్తగూడెం ఓఎస్డీగా విధులు నిర్వహిస్తున్న పరితోష్ పంకజ్ పదోన్నతిపై సంగారెడ్డి జిల్లా ఎస్పీగా బదిలీ వెళ్లనున్నారు. 2020 ఐపిఎస్ బ్యాచ్ కి చెందిన ఆయన తన మొదటి పోస్టింగ్ గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్‌గా పనిచేసే, 2023లో భద్రాచలం ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించారు. 2024 జులైలో అదనపు ఎస్పీ ఆపరేషన్స్‌గా ఉద్యోగన్నతి పొందిన ఆయన ప్రస్తుతం కొత్తగూడెం ఓఎస్డిగా విధులు నిర్వర్తిస్తూ బదిలీపై సంగారెడ్డి జిల్లా ఎస్పీగా వెళ్లనున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- నేడు కొత్తగూడెం కోర్టులో జాతీయ లోక్ అదాలత్**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**

కొత్తగూడెం లీగల్, మార్చి 7 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్‌లో శనివారం జరిగే జాతీయ లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలుకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు లావాదేవీల కేసులు, టెలిఫోన్ బకాయిల కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిట్ ఫండ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జకాత్ పేదల హక్కు...

**- పేదరిక నిర్ములన జకాత్ తోనే సాధ్యం**

కొత్తగూడెం టౌన్, మార్చి 7 – ప్రభాతవార్త:



సమాజం లో పేదరిక నిర్మూలన కోసమే ఇస్లాంలో జకాత్ తప్పనిసరిగా చేయడం జరిగిందని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖా అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా రామవరం నాగయ్య గడ్డ "జమ్ జమ్" మసీదు లో ఆయన మాట్లాడుతూ... ఇస్లాం మోలిక విశ్వాసాలలో జకాత్ ఒకటని, ధనికులు సంవత్సరం పాటు తమ వద్ద నిలువ ఉన్న ధనం లో రెండున్నర శాతం జకాత్ స్వచ్ఛందంగా పేదలకు పంచాలన్నది అల్లాహ్ ఆదేశం . జకాత్ సమాజం లో ధనిక పేదల మధ్య తారతమ్యాన్ని దూరం చేస్తుంది అని కూడా అన్నారు. రంజాన్ మాసం లో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యధికం దాన ధర్మాలు చేసేవారిని, తమ అనుచరులను కూడా చేయమని ప్రోత్సాహించే వారిని తెలిపారు. . రంజాన్ ఉపవాసాల అసలు ఉద్దేశం కూడా ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా అనుభవించి ఆకలితో అలమటించే వారిని ఆదుకోవడానికేనని అన్నారు. రంజాన్ సహనం వహించవలసి మాసం అని సహనానికి ప్రతిఫలం స్వర్గం, ఇది పేదసాదల పట్ల సానుభూతి వహించ వలసిన మాసం" అని ముహమ్మద్ ప్రవక్త తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు అధ్యక్షుడు ఖాసిం సెట్, రెహాన్, యాకుబ్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్**

కొత్తగూడెం టౌన్, మార్చి 7 – ప్రభాతవార్త:



అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్ నందు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా భాస్కర్ నాయక్ హెచ్చరించారు. పీసీ పిఎన్డిటీ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్స్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్స్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా భాస్కర్ నాయక్ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా అక్కడి సిబ్బంది అర్హతలను పరిశీలించారు. ఎఫ్ ఫార్మ్ పై అడిట్ నిర్వహించి , స్కానింగ్ సెంటర్స్ కు పలు సూచనలు చేశారు. అర్హత కలిగిన వారే స్కానింగ్ నిర్వహించాలని, గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట డిప్యూటీ డెమో ఫైజ్ మొహిద్దిన్ డాక్టర్ ఆర్.పి. చైతన్య పీఓ ఎం.హెచ్.ఎన్, డిపిఎంఓ పాయం శ్రీను ఉన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా

కొత్తగూడెం టౌన్, మార్చి 7 – ప్రభాతవార్త:



కొత్తగూడెం సఫయ్ బస్తీ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి ఆఫీస్‌లో, ఓల్డ్ డిపో మసీదు లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొన్నారు. ఇఫ్తార్ అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ... రంజాన్ పవిత్ర మాసంలో రోజా, ఉపవాసం ఉంటున్న జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు.ఇస్లాం లోని ఐదు మూలస్తంభలో నల్గొది జకత్ అని స్తొమత ఉన్న ప్రతి ముస్లిం సోదరులు తమ సంపాదనలో 2.5 శాతం జకత్ నిరుపేద లకు చెల్లించాలని సహాయం చేస్తే అల్లాహ్ కరుణ పొందుటరన్నారు ఈ ఇఫ్తార్ విందులో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి తో పాటు ముస్లిం మత పెద్దలు రంజాన్ ఖాన్, ఎండ్ అన్వార్, బాబుజని, సైద్ తాజుద్దీన్, ఎండ్ జమాల్, ఇక్బాల్ ఖురేషి, ఎండీ హమీద్, బడా బాచ్చ తదితరులు పాల్గొన్నారు.

# ఆగి ఉన్న లారీని ఢీ కొన్న డిసిఎం వ్యాన్

**- వ్యాన్ క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్**

**- డోజర్ సహాయంతో బయటకు లాగిన స్థానికులు**

అశ్వారావుపేట రూరల్, మార్చి 7 ప్రభాతవార్త:



స్థానిక జంగారెడ్డిగూడెం రోడ్‌లో ఆగిఉన్న లారీని డిసిఎం వ్యాన్ ఢీ కొన్న సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానిక కాకతీయ గేట్ దగ్గర ఆటోను తప్పించబోయి రోడ్ పక్కన ఉన్న లారీని డిసిఎం వ్యాన్ అదుపుతప్పి ఢీకొట్టింది. డిసిఎం వ్యాన్ బలంగా ఢీ కొనడంతో వ్యాన్ క్యాబిన్‌లో డ్రైవర్ ఇరుక్కుపోగా డోజర్ సహాయంతో లారి డ్రైవర్‌ను బయటకు తీశారు. డ్రైవర్ పేరు శ్రీనివాస్ కాగా అతనిది బెంగుళూరు కాగా అతనికి రెండు కాళ్ళు విరిగిపోయినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్‌లో అతన్ని విజయవాడ తీసుకువెళ్ళారు.



# ఎంపిడిఓ కార్యాలయంలో అక్షరాస్యత అవగాహన కార్యక్రమం

ములకలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:



స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం అక్షరాస్యత అవగాహన కార ్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా డిప్యూటి డైరెక్టర్ సిహెచ్ అనిల్ కుమార్ పాల్గొని 15 సంవత్సరాలుపైబడిన వారి నుండి వృద్ధుల వరకూ చదువుకోవాలని అన్నారు. జిల్లాలో 25వేల వరకూ నిరక్షరాస్యులు ఉన్నారని, ములకలపల్లి మండలంలో 1250 మంది ఉన్నారని వారికి బోధించడానికి 250 మంది బోధకులను ఎస్‌హెచ్‌జి గ్రూప్ వారు ప్రతీ ఐదు మంది నిరక్ష రాస్యులకు ఒక్కరు బాధ్యత వహించి బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రేవతి, ఎంఇఓ జి సత్యనారాయణ, ఎపిఓ టి అరుంధతి, ఎపిఎం సంపత్ కుమార్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం శంకర్, ఐకెపి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పూసుగూడెంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు

ములకలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:



టిజిటిటిఎఫ్, టిఎస్‌యుటిఎఫ్‌ల ఆధ్వర్యంలో మండలంలోని పూసుగూడెం రైతువేదికలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు కాంప్లెక్స్ హెచ్ఎం భాను అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొన్న ఎంపిడిఓ రేవతి మాట్లాడుతూ మహిళలు ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్య, వైద్య, వైజ్ఞానిక రంగాలలో ముందుండాలని సూచించారు. అలాగే బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్య అతిథిగా ఎంఇఓ జి సత్యనారాయణ మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారు శంకర్ నాయక్, జిల్లా మహిళ అధ్యక్షుఉ జ్యోతి, యుటిఎఫ్ జిల్లా నాయకులు తేజావత్ శ్రీనివాస్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తేజావత్ మాలు నాయక్, మెండి కిషోర్, లావుడ్యా అశోక్, గుగులోత్ గోపి, అరవపల్లి సత్యనారాయణ, శ్రీరామ్ నాయక్, సెక్రటరీలు మాధురి, శ్వేత, మహిళ ఉపాధ్యాయులు వెంకటరమణ, సరోజ, జయమణి, అనిత, విజయ, విజయలక్ష్మి, శ్యామల, స్వరూప రాణి, రాధిక, హేమలత, అనసూయ, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాదులకు వ్యాసరచన పోటీలు

కొత్తగూడెం లీగల్, మార్చి 7 – ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంఆ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్ట్ సిబ్బందికి వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.






# అంతర్జాతీయ మహిళ దినోత్సవం జయప్రదం చేయాలి

**- మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం**

ములకలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:



మార్చి 8న జరుగు అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిఒడబ్ల్యూ నాయకురాలు మడకం విజయ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని జిన్నెలగూడెం గ్రామంలో మండల అధ్యక్షురాలు పెనుబల్లి శ్యామల అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతర్జాతీయ మహిళ పోరాట దినం ఆవిర్భవించి 114 ఏళ్ళు అయిందని అన్నారు. పని గంటల తగ్గింపు, పని స్థలాల్లో వసతుల కోసం మెరుగైన వేతనాలు కావాలని, ఓటు హక్కు కోసం 1850 దశకం తర్వాత మహిళలు పోరుబాట పట్టారని ఆనాడు ఎంతో మహిళలు వీరమరణం పొందారన్నారు. నేడు దేశంలో మహిళలపై అనేక రకాల దాడులు, పరువు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్న దుస్తితి నెలకొందన్నారు. నిర్భయ లాంటి ఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నా ప్రభుత్వాలు నామమాత్రపు చట్టాల పేరుతో చేతులు దులుపుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ లోకం నడుంబిగించాల్సిన సమయం వచ్చిందని ఆడదంటే అబల కాదు సబల అని సవాల్ చేస్తూ మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడకం వెంకటమ్మ, పొట్టా నాగమ్మ, సోయం వెంకటమ్మ, మడకం గౌరి, సోయం పద్మ, సుమలత, పద్దం నాగమణి, ఝాన్సీ, కుంజా లక్ష్మిదేవి, కీసరి బాయమ్మ, మడకం రాములమ్మ, ఈసం పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం

ములకలపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:




మండల కేంద్రం ములకలపల్లిలో గుడ్‌షెపర్డ్ సిస్టర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిడిఓ రేవతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. బాలికల విద్యను ప్రోత్సహించాలని, మహిళ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మహిళ దినోత ్సవ ప్రాముఖ్యత గురించి వివరించారు. మహిళలు తలచుకుంటే అన్ని పనులు చేయగలరని నేడు ప్రపంచంలో మహిళలు సాధిస్తున్న విజయాలను మనం చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిటి భాగ్యలక్ష్మి, ఆర్ఐ 1 సత్యవతి, పంచాయతీ కార్యదర్శులు మాధురి, రజిత, శ్వేత, హెచ్ఎం శంకర్, సిస్టర్ నిర్మల, దీప్తి, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.



# అధిక ఉత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియాతో ముందడుగు

**- ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:



బొగ్గు మైనింగ్ లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియా కంపెనీలతో ముందడుగు వేస్తామని సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం సాయంత్రం జరిగిన 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని, కనుక భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలను, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సింగరేణి సమకూర్చుకునే ఉద్దేశంతో ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్తు ఉత్పాదనను కంపెనీ భారీగా పెంచే ఆలోచన చేస్తుందని, విద్యుత్తును నిల్వ ఉంచుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలకు కూడా తమ వద్ద అవకాశం ఉంటుంది అన్నారు. ఇంకా సింగరేణి సంస్థ చేపట్టనున్న పలు వ్యాపార విస్తరణ చర్యలను కూడా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు అవసరమైన యంత్రాలు, వ్యవస్థల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్ కంపెనీలు సహకరించవచ్చని సూచించారు. ఆస్ట్రేలియా కంపెనీల ఉత్పత్తులను పరిశీలించి మేలైన, లాభదాయకమైన



వాటికి అవకాశం ఇవ్వటం జరుగుతుందన్నారు. లాంగ్ వాల్ టెక్నాలజీ, ఇతర సాంకేతికతల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ బొగ్గు తవ్వకాన్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు, ఉత్పాదకత పెంచేందుకు అవకాశం ఉన్న యంత్ర పరిజ్ఞానం అవసరమై ఉందన్నారు అలాగే మెరుగైన డంపుల భద్రత, సమాచార వ్యవస్థలకు కూడా తమ వద్ద అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ విదేశాల్లో ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, ముఖ్యంగా కీలక ఖనిజాలను ఉత్పత్తి చేయడానికి లాభసాటి భాగస్వామ్యాన్ని సింగరేణి కోరుకుంటుందని తెలియజేశారు. ఆస్ట్రేలియా దేశం నుంచి విచ్చేసిన 13 కంపెనీల ప్రతినిధులు తమ తమ ఉత్పత్తులను సాంకేతికతలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి పి) కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్, జీఎం కోఆర్డినేషన్ ఎస్డిఎం సుభాని, జీఎం(సిపిపి) మనోహర్, ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్స్పెట్, డీటీఎన్ ఏసియా పసిఫిక్, ఆర్ ఎం ఈ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్, తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘంతో సింగరేణి సీఎండీ స్ట్రక్చర్డ్ సమావేశం

కొత్తగూడెం, మార్చి 7 – ప్రభాతవార్త:

హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ప్రతినిధులతో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం 38 వ స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు. ఇందులోని అంశాలను ఏఐటీయూసీ నాయకులు వివరించారు....

1. పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ ఇవ్వడం వలన కంపెనీకి సంవత్సరానికి 91 కోట్లు ఖర్చు అవుతాయన్నారు అయినప్పటికీ దీనిపై యాజమాన్యం ఇన్ ప్రిన్సిపుల్ అంగీకరించారు. దీనిపై కమిటీ వేశారు.
2. సొంత ఇంటి పథకం అమలు పరచుటకు అంగీకరించారు దీనిపై విధివిధానాలు రూపొందించడానికి కమిటీలో నిర్ణయించుతామన్నారు.
3. హైదరాబాద్లో కార్పొరేట్ హాస్పిటల్ పెట్టడానికి అంగీకరించారు రిటైర్ అయిన కార్మికులకు మందులు హైదరాబాదులో ఉన్నవారికి సింగరేణి భవన్లో ఇచ్చుటకు అంగీకరించారు రిటైర్ అయిన కార్మికులు కంపెనీ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన 40 కట్టింగ్ చేయరు.
4. అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో కార్మికులకు లాకర్స్, కబోర్డ్స్, ఆఫీస్ లో ఫర్నిచర్స్ ఇచ్చుటకు అంగీకరించారు.
5. సెక్యూరిటీ, హాస్పిటల్స్ సిబ్బంది ఎలక్ట్రిషన్, ఫిట్టర్స్ అన్ని రకాల మజ్దూర్ల డిసిగ్నేషన్స్ ను మార్చుటకు అంగీకరించారు. బదిలీ వర్కర్ బదులు జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా ఇస్తారు.
6. డిస్మిస్ అయినా కార్మికులకు 5 సంవత్సరాలలో ఏదైనా ఒక సంవత్సరంలో 100 మాస్టర్లు ఉంటే వారికి ఒక అవకాశం కల్పించుటకు అంగీకరించారు. లోక్ అదాలత్ తీర్పు ప్రకారం ఇచ్చుటకు అంగీకరించారు.
7. జేఎంవో, జేటీవో, జేపీవోలకు ఏ గ్రేడ్ లో 5 సంవత్సరాలు ఉన్నవారికి ఈ 1 గ్రేడ్ కు ఎలిజిబులిటీ ఇచ్చుటకు అంగీకరించారు.
8. మారుపేర్లపై పనిచేసిన వారి పిల్లలకు మరియు డేట్ అఫ్ బర్త్ మార్పు కొరకు సర్టిఫికెట్స్ పెట్టిన వారికి మరియు విజిలెన్స్ కేసులు యాజమాన్యం



మరియు గుర్తింపు సంఘంతో కమిటీ వేసి పరిష్కరించుటకు అంగీకరించారు.

9. 11 రకాల అలవెన్స్లు పెంచుటకు అంగీకరించారు
10. డిస్మిస్ అయినా జేఎంఈటీ లందరిని వెంటనే తీసుకుంటారు.
11. ఈపీ ఆపరేటర్లకు మిషనరీ గ్రేడ్ ప్రకారం డీటీవోసీ, ఈడీవోబీ ఇచ్చుటకు అంగీకరించారు.
12. సొంత ఇల్లు కట్టుకున్న వారికి క్వాటర్ వెకేషన్ సర్టిఫికెట్ ఇచ్చుటకు అంగీకరించారు.
13. మైనింగ్ స్టాప్ తో పాటు ట్రేడ్స్ మెన్స్ లకు కూడా మెడికల్ అన్ ఫిట్ అయిన వారికి సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇచ్చుటకు అంగీకరించారు.
14. గత డైరెక్టర్ పా సమావేశంలో అంగీకరించిన వి1 తో పాటు అన్ని అంశాలకు చైర్మన్ అప్రూవల్ ఇచ్చారు వీటిని అమలు చేస్తారు.

ఈ కార్యక్రమంలో గుర్తింపు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు, రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు కే సారయ్య, కే వీరభద్రయ్య, వై వి రావు, ముష్కె సమ్మయ్య, మడ్డి ఎల్లయ్య, అక్బర్ ఆలీ, వై రామ్ గోపాల్ పాల్గొన్నారు.

# శాంతి నిలయానికి 10 బ్యాగుల బియ్యం పంపిణీ..

**- అంద చేసిన తహసిల్దార్ కార్యాలయ రిటైర్డ్ అటెండర్ మేడికొండ ఆంటోనీ దంపతులు**

బోనకల్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని శాంతి నిలయంలో మానసిక వికలాంగులకు బోనకల్ తాసిల్దార్ కార్యాలయ రిటైర్డ్ అటెండర్ మధిర మండల మడుపల్లి గ్రామ నివాసి మేడికొండ ఆంటోనీ దంపతులు శాంతి నిలయంలోని వికలాంగులకు మానవతా దృక్పథంతో శుక్రవారం 10 బ్యాగుల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ శాంతి నిలయానికి సహాయపడాలని, మానసిక వికలాంగులపై మానవతా దృక్పథం చూపించాలని అన్నారు. తాసిల్దార్ అని శెట్టి పున్నమి చందర్ మాట్లాడుతూ... శాంతి నిలయంలో వికలాంగులకు బియ్యం పంపిణీ చేసిన



ఆంటోనీ దంపతులు ఎంచుకున్న ఆలోచనను అభినందించారు. ప్రతి ఒక్కరూ శాంతి నిలయానికి ఈ విధంగా సహాయపడాలని కోరారు. శాంతి నిలయం నిర్వాహకురాలు ఆల్ఫీ మేడం మాట్లాడుతూ... మానసిక వికలాంగులకు పది బ్యాగుల బియ్యం పంపిణీ చేసిన ఆంటోనీ దంపతులకు శాంతి నిలయం తరఫున అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మానవత్వంతో వికలాంగులకు సహాయ సహకారాలు అందించేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్, గిర్ధవర్ 1 గుగులోతు లక్ష్మణ్, టైపిస్ట్ శ్రావణ్ కుమార్ , రెవెన్యూ సిబ్బంది, శాంతి నిలయ సిబ్బంది పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- దొండపాటి**

బోనకల్. ప్రభాతవార్త :



ఈ నెల మార్చి 20న వైరాలో జరిగే ఖమ్మం జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐకెఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ పిలుపునిచ్చారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్లో ఏఐకెఎస్ గ్రామ సమావేశం ఏలూరి పూర్ణచంద్రరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ భారతదేశ రైతాంగం మున్నెన్నడులేని సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని, పాలకుల వైఖరి కారణంగా వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని విమర్శించారు. ప్రోత్సాహకాలు తగ్గించడం, వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, పెరిగిన పెట్టుబడులు, తగ్గిన దిగుబడుల నేపథ్యంలో సాగు కష్టాల, నష్టాల ఖార్కానగా మారిందని అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన స్థూల జాతీయోత్పత్తిలో 70 శాతానికి పైగా వాటా కలిగిన వ్యవసాయ రంగ వాటా ప్రస్తుతం 20 శాతానికి పడిపోయిం దని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చుతామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వచ్చిన మోడీ సర్కార్ రైతాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందని అన్నారు. దేశీయ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెట్టినట్లు, వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు అప్పజెప్పేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. రైతాంగ చారిత్రక పోరాట నేపథ్యంలో చట్టాలను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించనప్పటికీ 3వ అధికారం లోకి వచ్చిన మోడీ ప్రభుత్వం దొడ్డి దారిన అమలకు పూనుకునదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి ఇలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్ర జాప్యం చేస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలుకు సంబంధించి రాష్ట్ర రైతాంగం లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో తీరుతో వ్యవసాయ రంగ తీవ్ర సంక్షోభంలోని నెట్టివేయబడిన ఇటువంటి పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వైరాలో కమ్మవారి కళ్యాణమండపంలో నిర్వహిస్తున్నామని రైతులు పెద్ద ఎత్తున్న ఈ మహాసభలు హాజరైవిజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, నాయకులు బొమ్మినేని కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ అదనపు ఎస్సైగా కృష్ణ ప్రసాద్

ముదిగొండ ప్రభాతవార్త:



ముదిగొండ పోలీస్ స్టేషన్ అసలుకు ఎస్సైగా కృష్ణ ప్రసాద్ గురువారం బాధ్యతలు చేపట్టాడు. ముందుగా స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఓ మురళిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఉట్లపల్లి క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలి

**క్రీడలకు ప్రతిరోజు కొంత సమయాన్ని కేటాయించాలి**

**యువత క్రీడల్లో మరింత రాణించాలి**

**పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూ.50 లక్షలతో క్రీడా ప్రాంగణ నిర్మాణం**

**మారుమూల గ్రామాల అభివృద్దే పోలీస్ శాఖ లక్ష్యం..**

**చర్ల పోలీస్ లకు నా అభినందనలు..**

**ఎస్పీ రోహిత్ రాజు**

చర్ల : మార్చి 7, ( ప్రభాతవార్త ) :

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని యువత దైనందిన జీవినంలో ప్రతిరోజు క్రీడలకు కొంత సమయం కేటాయిస్తే శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉంటుందని ఆదిశగా యువత తమ జీవనాన్ని మలుచుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పోలీస్ శాఖ నేతృత్వంలో స్థానిక పోలీస్ స్టేషన్ క్రీడా మైదానంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మూడురోజుల పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ టోర్నికీ మండలంలోని 49 జట్లతోపాటు సరిహద్దులో చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని ధర్మారం టేకులేరు ఉట్లపల్లి గ్రామాల నుండి మరో ఏడు టీమ్ లు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో నిర్వహించిన మ్యాచ్ లు ఆద్యాంతం ఆశక్తిని రేకెత్తించాయి. నువ్వా నీనా అంటు సాగిన మాచ్ లో ఎవరికివారే తమ ఆటతీరును



ప్రదర్శించారు. శుక్రవారం జరిగిన ఫైనల్ మాచ్ ని టోర్నీలో గెలుపొందిన టీమ్ లకు బహుమతి అందించేందు ముఖ్య అతిదిలుగా విచ్చేసిన ఎస్పీ రోహిత్ రాజు ఎఎస్పీ విక్రమ్ కుమార్ సింగ్ క్రీడా కారులను ఉద్దేశించి ప్రసంగించారు. విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉన్నా ఏజన్సీ ప్రాంతంలోని క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి ఏడాది వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీస్ శాఖ ఆద్వర్యంలో 50 లక్షల రూపాయల వ్యయంతో నూతన క్రీడా ప్రాంగానాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే దుమ్ముగూడెం మండలంలో పూర్తికావచ్చిందని త్వరలో చర్లలో కూడా పూర్తిచేస్తామని అన్నారు. ఎటువంటి సౌఖర్యాలు లేని మారుమూల ఆదివాసీ గ్రామం అయిన ఉట్లపల్లి నుండి జాతీయ స్థాయి వాలీబాల్ టోర్నిలో అడటం ఎంతో అభినందనీయం అని మీ క్రీడా స్పూర్తికి ఎంతో గర్వంగా ఉందన్నారు. ఏఎస్పీ మాట్లాడుతూ సిఐ రాజువర్మ ఎస్.ఐ లు నర్సిరెడ్డి కేశవ్ లు వాలీబాల్ టోర్నీ విజయవంతానికి విశేషంగా కృషిచేసారని వారికి నా అభినందనలు అన్నారు. యవత ఇంతటితో



ఆగకుండా మరిన్ని పొటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలని అన్నారు. సిఐ రాజువర్మ మాట్లాడుతూ టోర్నీ లో గెలుపు ఓటమిలు సర్వసాధారణం అని ఆటలను స్పోర్టీవ్ గా తీసుకోవాలని క్రీడల్లో రాణించి ఈ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆంకాక్షించారు. అనంతరం టోర్నీ లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. టోర్నీ విన్నర్ గా చీమలపాటు జట్లు నిలిచింది. వీరికి 15 వేల రూపాయల నగదుతోపాటు షీల్డ్ అందజేసారు. రన్నర్స్ గా సుందరయ్య కాలనీ జట్లు నిలిచింది. వీరికి 10 వేల రూపాయల నగదు షీల్డ్ ని అందజేసారు. దర్ట్ ప్లేస్ లో నిలిచిన ఉట్లపల్లి టీమ్ 8 వేల రూపాయల నగదు షీల్డ్ ను ఫోర్త్ ప్లేస్ లో నిలిచిన మామిడిగూడెం టీమ్ 5 వేల రూపాయల నగదు షీల్డ్ ను ఎస్పీ ఏఎస్పీ చేతుల మీదగా అందజేసారు.. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులకు పోలీస్ శాఖ ఆద్వర్యంలో బోజనం వసతి సౌఖర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్ కుమార్ ఎస్.ఐ లు నర్సిరెడ్డి కేశవ్ పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి

**-విజిలెన్స్ ఇన్స్‌పెక్టర్ కే.వినోద్**

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త, ప్రతినిధి :



విద్యుత్ వినియోగదారులను బోల్తా కొట్టించడానికి దొంగలు సరికొత్త మార్గాలు ఎంచుకుంటున్నారని కావున అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజిలెన్స్ కె.వినోద్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యుత్ దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో విజిలెన్స్ పోలీస్, విద్యుత్ శాఖ ఆకస్మిక తనిఖీలు ముమ్మరం చేసిందని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటుందని విజిలెన్స్ పోలీస్ స్పష్టం చేసిందని అన్నారు. ఇటీవల కొంతమంది వ్యక్తులు విద్యుత్ వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తూ, మీటర్ తిరగకుండా చేయగలమని చెప్పి డబ్బులు తీసుకుని, మీటర్ లోని కొన్ని వైర్లను కట్ చేసి అక్రమ చర్యలకు పాల్పడుతున్నట్లు విజిలెన్స్ పోలీస్, విద్యుత్ శాఖ గుర్తించిందని, ఈ చర్యలలో భాగంగా, వివిధ ప్రాంతాల్లో విజిలెన్స్ పోలీస్ మరియు విద్యుత్ శాఖ బృందాలు తనిఖీలు నిర్వహిస్తూ, దొంగతనాలను గుర్తిస్తున్నారని, కావున ప్రజలందరూ ఇలాంటి మోసపూరిత వ్యక్తుల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా ఈ విధంగా అక్రమంగా మీటర్ మార్పు చేయగలమని చెప్పిన వ్యక్తులు ఎదురైనా, ప్రజల దృష్టికి వచ్చిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరుతున్నారు. విద్యుత్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరమని స్పష్టం చేశారు.

# సాధన చేస్తే విజయం సాధ్యమే

**-బ్యాడ్మింటన్ ఆల్ ఇండియా నైన్త్ ర్యాంకర్ గగన**

**-క్రీడల్లో రాణిస్తున్న సత్తుపల్లి విశ్వశాంతి విద్యార్థిని**

**-మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**

సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త :

కృషి ఉంటే మనుషులు రుషులవుతారు... సాధన చేస్తే మనిషికి ఏదైనా సాధ్యమే... అనుకున్నది సాధించాలంటే కోరిక బలంగా ఉండాలి... అంటుంది విశ్వశాంతి విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న కొలిపినేని గగన. కొలపనేని అనిల్ కుమార్ సువర్ణ సుధారాణి దంపతుల కుమార్తె అయిన ఈ బాలిక బాల్ బ్యాడ్మింటన్ లో ఆల్ ఓవర్ ఇండియా నైన్త్ ర్యాంకర్ ఇప్పటివరకు 63 మ్యాచ్లలో మ్యాచ్లలో పాల్గొన్న గగన జాతీయ స్థాయిలో రాణిస్తుంది. ఇటీవల జైపూర్ లో జరిగిన పోటీలో జాతీయస్థాయి థర్డ్ ప్లేస్ సాధించింది. తెలంగాణ ప్రభుత్వము నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలో ప్రతిభ కనపరచడం ద్వారా మధ్యప్రదేశ్లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో రాణించింది. అండర్ 15 విభాగంలో హైదరాబాదులో జాతీయ స్థాయి పోటీల్లో డబుల్స్ లో మూడో స్థానం సాధించింది. గత ఏడాది వైజాగ్ లో ప్రథమ స్థానం, గర్ల్స్ డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించింది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభాతవార్తతో గగనతో ముచ్చటించింది. **ప్రవా** :బ్యాట్మెంటన్ లో ఎన్ని సంవత్సరాలుగా సాధన జరుగుతుంది?

**గగన:** హైదరాబాదులో భాస్కర్ బాబు బ్యాడ్మింటన్ అకాడమీ లో గత 4 సంవత్సరాలుగా శిక్షణ పొందుతున్నా

**ప్రవా:** ఇప్పటివరకు ఏ రాష్ట్రాలలో ఆడావు?

**గగన:** హర్యానా, పంజాబ్, గోవా ,ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తదితరచోట్ల మొత్తం 63 టోర్నమెంట్లో పాల్గొనడం జరిగింది. ..అండర్ 17 లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ విన్నర్ . ..ఈ సంవత్సరం తెలంగాణ స్కూల్ గేమ్స్ విభాగంలో థర్డ్ ప్లేస్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికై మధ్యప్రదేశ్లో పోటీల్లో పాల్గొన్న.

**ప్రవా :** నీకు ర్యాంక్ ఎవరు ఇస్తారు?

**గగన:** బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ర్యాంకులు ప్రకటిస్తుంది.

**ప్ర.వా :** ప్రస్తుతం నీ ర్యాంక్ ఏమిటి..?

**గగన:** గతంలో ఆల్ ఓవర్ ఇండియా 25 ర్యాంక్. ప్రస్తుతం అండర్ 17 విభాగంలో 9వ స్థానంలో ఉన్నాను.

**ప్రవా :** నీ లక్ష్యం ఏమిటి?

**గగన:** ఇండియాలో బ్యాడ్మింటన్ లో ఫస్ట్ ప్లేస్ సాధించాలి. ఒలంపిక్స్ లో పాల్గొనాలి అనే లక్ష్యంతో రోజుకు 8 గంటలపాటు ప్రాక్టీస్ చేస్తున్న.



ఇందు కొరకు ఉదయం 4:30 గంటలకు గ్రౌండ్ కి ఫిట్నెస్ నిమిత్తం, 8 గంటలకు బ్రేక్ ఫాస్ట్ చేసి జిమ్‌కి, ఆ తర్వాత అకాడమీలో పొందుతున్న.

**ప్ర.వా :** బ్యాడ్మింటన్ నేర్చుకోవడానికి సంవత్సరానికి ఎంత ఖర్చు అవుతుంది?

**గగన:** రూ.4 నుంచి 5 లక్షలు ఖర్చు అవుతుంది.

ప్రవా: స్పాన్సర్స్ ఉన్నారా?

**గగన:** ముప్పకన్స్ట్రక్షన్ కంపెనీ ఆర్థిక సహాయం అందజేస్తుంది. ఇతరులు కూడా ముందుకు వస్తున్నారు. వారికి నా ధన్యవాదాలు.

ప్రవా : టెన్త్ ప్రిపరేషన్ ఎలా ఉంది?

**గగన:** పరీక్షలకు ఇంకా పది రోజులు సమయం. అయినా లక్ష్యసాధనలో భాగంగా ఒక పూట స్కూల్ కి, రెండో పూట బ్యాడ్మింటన్ ప్రాక్టీస్ చేస్తున్నా

అతి చిన్న వయస్సులోనే పలువురు బాలికలకు, మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్న గగనకు ప్రభాతవార్త మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తుంది. తాను అనుకున్న లక్ష్యాన్ని చేధించి సాధించాలని ఆశిస్తున్నాం.

# శైలు బంకర్ ప్రభావానికి వ్యక్తి మృతి

**-గ్రామస్తులు ఆగ్రహించి రోడ్డుపై బైఠాయింపు**

**-రోడ్డు ఇరువైపులా స్తంభించిన ట్రాఫిక్**

**-పోలీసుల రంగ ప్రవేశంతో ధర్నా విరమించిన గ్రామస్తులు**

సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త :



సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామ సమీపంలో బొగ్గు రవాణా కోసం నిర్మించిన శైలు బంకర్ ప్రభావం మూలంగా దుమ్ము ధూళి సోకి శుక్రవారం అంబేద్కర్ కాలనీకి చెందిన లక్ష్మీనారాయణ(48) అనే వ్యక్తి శ్వాస కోస వ్యాధులతో హాస్పటల్లో చికిత్స పొందుతూ మృతి చెందాడని బంధువులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైఠాయించారు. సైలబంకర్ మూలంగా కిష్టారం గ్రామానికి చెందిన పలువురు ఇటీవల పలు వ్యాధులు సోకి మృతి చెందారని మాకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అన్న ఇవ్వండి లేదా శైలో బంకర్ అన్న తీసేయాలని గత 26 రోజులుగా రోడ్డు పక్కనే షామియానా వేసుకొని బాధితులు నిరాహార దీక్ష చేస్తున్నారు. అంబేద్కర్ కాలనీకి చెందిన లక్ష్మినారాయణ అనే వ్యక్తి సైలో బంకర్ ప్రభావం వల్ల దుమ్ము ధూళి సోకి శ్వాసకోశ వ్యాధులతోటే మృతి చెందాడని గ్రామస్తులు ఆగ్రహం చెంది జాతీయ రహదారి పై మృతదేహాన్ని బెట్టి బైఠాయించారు. ఖమ్మం టూ వైజాగ్ వైపు వెళ్లే ఈ రహదారి కావడంతో ఆందోళనకారులు దాదాపు గంటకు పైగా బైఠాయించడంతో రోడ్డుకి ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సత్తుపల్లి సిఐ టి కిరణ్ ఎస్ఐ లు రఘు కవితలు తమ సిబ్బందితో ప్రదేశం వద్దకు వచ్చి ఆందోళన కారులతో మీ సమస్యలు సింగరేణి యాజమాన్యం మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని సీఐ కిరణ్ చెప్పడంతో ఆందోళనకారులు శాంతించి ధర్నా విరమించారు. ధర్నా కార్యక్రమంలో అంబేద్కర్ కాలనీ బీసీ కాలనీ వాసులు మృతుని బంధువులు పాల్గొనడం జరిగింది.



# సుక్మా జిల్లాలో ఐదుగురు మావోయిస్టులు లొంగుబాటు

చర్ల, మార్చి 7, ( ప్రభాతవార్త) :

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా లో ఓ మహిళా మావోయిస్టు సహా ఐదుగురు మావోయిస్టులు లొంగిపోయారు. చత్తీస్‌గఢ్ ప్రభుత్వం నక్సలిజం నిర్మూలన పునరావాస విధానం ఖి నియాద్ నెలనార్ పథకంలో



మరియు అంతర్గత ప్రాంతాలలో నిరంతరం కొత్త భద్రతా శిభిరాల ఏర్పాటు చేయడంతోపాటు అదివాసీలకు పోలీసులు బరోసా కల్పించడం ద్వారా ఈ లొంగుబాట్లు జరుగుతున్నాయని అన్నారు. లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులపై నాలుగు లక్షల రివార్డు ఉన్నట్లు సుక్మా జిల్లా ఎస్పీ తెలిపారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్

ఖమ్మం లీగల్, ప్రభాతవార్త

ఉన్నత న్యాయస్థానం ఆదేశానుసారం నేడే జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల కేసులను రాజీ చేసుకునేందుకు ఎటువంటి రుసుము ఉండదని ,కోర్టు ఫీజు సైతం తిరిగి చెల్లిస్తారని అప్పీల్ అవకాశం లేని శాశ్వత అంతిమ పరిష్కారం లభిస్తుందనీ, దీనివలన సమయం డబ్బు ఆదా అవుతుందని, ఇరు పార్టీలు రాజీ పడిన యెడల గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి గొడవలు జరగకుండా మంచి వాతావరణంలో జీవించే అవకాశం ఉందని, లోక్ అదాలత్ లో రాజీ పడడం ద్వారా ఇరుపక్షాలు విజయం సాధించి నట్లేనని అన్నారు. ఈ లోకాదాలత్ లో కక్షిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాజీ పడడం ద్వారా శాశ్వత అంతిమ పరిష్కారం పొందడమే కాకుండా కక్షిదారులు విలువైన సమయం, డబ్బు సైతం ఆదావుతుందని అన్నారు. జిల్లా ప్రధానా న్యాయమూర్తి ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి చంద్రశేఖర్ రావు తెలిపారు

# త్రివేణికి ఒలంపియాడ్ ఎక్సలెన్స్ అవార్డు

ఖమ్మం విద్యా విభాగం మార్చి 7, ప్రభాతవార్త:

త్రివేణి పాఠశాల అత్యున్నత విద్య ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రణాళికలతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకుగాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియండ్ వారు 20242025 విద్యా సంవత్సరానికిగాను స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీ అవార్డు తో త్రివేణి అధ్యాపక బృందమును సముచితంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నాయుడు సత్యనారాయణ హ్యాండీక్రాఫ్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అతిరథులు చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ సంస్థ నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మ్యాథ్స్ సైన్స్ విభాగాల్లో త్రివేణి విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు మ్యాథ్స్ ఒలింపియాడ్లో ఏ.నందన్ సైన్స్ ఒలింపియాడ్ లో



టి.డింపు డిస్ట్రిక్ట్ మెరిట్ అవార్డులను చిక్కడపల్లి త్యాగరాయ గాన సభలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి పాఠశాల విద్యార్థులు మరిన్ని పోటీ పరీక్షల్లో పాల్గొని అవార్డులను పొందాలని తద్వారా తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి , గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు ,పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



# పార్కులను పరిశీలించిన కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, మార్చి7, ప్రభాతవార్త

నగరపాలక సంస్థ పరిధిలోని 28, 29 ,30, 32 ,35 ,54, డివిజన్లో పార్కులను ఆర్టికల్చర్ ఆఫీసర్ గారితో కలిసి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య శుక్రవారం సందర్శించి, ఆ పార్కుల నిర్వహణ నిర్వహణ ఎలా ఉంది అనేది పరిశీలించారు. ఈ సందర్భంగాపార్కుల్లో చిల్డ్రన్స్ ప్లే ఎక్విప్మెంట్ ఓపెన్ జిమ్ ని పరిశీలించి అక్కడ ఏమైనా రిపేర్ ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని అక్కడ వచ్చిన వాకర్స్ కి మరియు పిల్లలకి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు ఉండాలని హార్టికల్చర్ ఆఫీసర్ కి చెప్పారు.పార్కుల్లో టాయిలెట్స్ అన్ని సక్రమంగా పనిచేసేలా చూడాలని నీళ్ళు అందుబాటులో ఉంచాలని మొక్కలకి ప్రతిరోజు నీరు అందేలా చూడాలని పార్కులు ప్రతిరోజు శుభ్రం చేశారా మానిటరింగ్ చేయాలని వాకర్స్ కి ఎటువంటి ఇబ్బంది లేకుండా వాక్కువేలన్ని శుభ్రంగా ఉంచాలని పార్కులన్నీ అహల్లాదకరంగా ఉండేలా మొక్కలని పచ్చదనంగా అక్కడికి వచ్చే వారికి ఆడుకోవడానికి వచ్చేవారికి మరియు వాకింగ్ కి వారికి అహ్లోదకరమైన వాతావరణం ఉండేలా ఏర్పాటు చేయాలని అధికారులకు వివరించారుపార్కుల్లో ఏమైనా వసతులు కావాలంటే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు చెప్పారుపార్కుల్లో పనిచేస్తున్నటువంటి వర్కర్స్ తో మాట్లాడుతూ వారు ఎవరెవరు ఏ పని చేస్తున్నారని అది తెలుసుకొని ఏ టైం కు వస్తున్నారు ఏ టైం కి వెళ్తున్నారు ఏ పని ఎంత టైం లో చేస్తున్నారు అనే వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకుని పార్కులను శుభ్రంగా ఉంచేలా పనిచేయాలని వారికి ఎక్విప్మెంట్ ఏమైనా కావాలంటే తమ దృష్టికి కానీ తమ పై ఆఫీసర్ దృష్టికి కానీ తీసుకురావాలని చెప్పారు

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

క్రైమ్ ఖమ్మం మార్చి 7 ప్రభాతవార్త:



ప్రాథమిక విద్యను లక్ష్యసాధన దిశగా చిన్నారులు కృషి చేస్తారని జిల్లా పోలీస్ కమిషనర్ సతీమణి, శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ నిష్ఠా శర్మ అన్నారు, శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నపిల్లలకు పాఠశాల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయి వంటిదని గుర్తు చేశారు, ప్రాథమిక దశ నుండి విద్యను పూర్తి చేసి తదుపరి దశకు దాటడం కోసం జరుపుకునే ఈ వేడుక రోజు చాలా జ్ఞాపక శక్తిని కలిగిస్తుంది అన్నారు, ఇలాంటి కార్యక్రమాలు ద్వారా చిన్నారులు ఉన్నత లక్ష్యాలు సాధించుకోవాలని ఆకాంక్షించారు, అనంతరం చిన్నారులకు గ్రాడ్యుయేషన్ ధ్రువ పాత్రలను ప్రతి ఒక్కరికి స్వయంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# స్థానికసంస్థల పోరులో స్థానికేతరుల "పంచాయతీ"

**-స్థానికులకే పట్టం కట్టాలని సారపాక వాసులు కంకణం**

**-వర్గ పోరుతో నెగ్గలేని ఐటీసీ ఎన్నికలే ప్రధాన సాక్ష్యం**

**-మరలా ధరావత్ చందునాయక్ గెలుపు లాంఛనమేనని జోష్యం**

**-హ్యాట్రిక్ దిశగా చందునాయక్ అడుగులు**

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రాంతం ఒక పారిశ్రామిక ప్రాంతం. ఆసియా ఖండంలోనే అతిపెద్ద కర్మాగారం కలిగిన గ్రామపంచాయతీ. అటువంటి సారపాకలో ఎటువంటి ఎన్నికలు జరిగినా సార్వత్రిక ఎన్నికలను తలపించేలా అభ్యర్థులు తమ ప్రచార శైలీని నిర్వర్తిస్తుంటారు.స్థానికేతరులు సైతం ఎలాగైనా పారిశ్రామిక ప్రాంతంలో పాగా వేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ తమకు ఉన్న రాజకీయ ప్రోద్భలంతో నెగ్గ వచ్చునని కలలు కంటుంటారు. కానీ సారపాక వాసులు భిన్నం. అభ్యర్థులను ఎన్నుకోవడంలో విలక్షణమైన తీర్పును ఇస్తూ రాజకీయ విశ్లేషకులు అంచనాలను తలకిందులు చేస్తుంటారు. అభ్యర్థికి అధికార పార్టీ అండ ఉందా ..? ఆర్థికంగా ఉన్నాడా ..? సామాజిక వర్గం పటిష్టంగా ఉందా ..? అన్నది చూడరు. ప్రజా సేవకులకే తమ పట్టం కడతారు. అధికార పార్టీ అభ్యర్థి అయ్యి ఉండి, ఆర్థికంగా బలంగా ఉన్న అభ్యర్థిలే సారపాక ప్రజల తీర్పుకు అడ్రస్సు లేకుండా పోయారంటే అతిశయోక్తి కలుగకమానదు. ఈ తరుణంలో మరలా సారపాకలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి జోరందుకుంది.

**-స్థానికసంస్థల పోరులో స్థానికేతరుల "పంచాయతీ"**

గత 8 సంవత్సరాలుగా పంచాయతీ ఎన్నికలకు నాటి అధికార పార్టీ స్వస్తి పలకడంతో అధికారుల పాలనకు గురైన సారపాక పంచాయతీ. నేడు మరలా స్థానిక సంస్థల ఎన్నికలను నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆశావాహులకు ఒక్కసారిగా పస్తులున్న వారికి పరవాన్నం దొరికినట్లు అయ్యింది. కొందరు స్థానికేతరులు తమకు ఉన్న రాజకీయ అండదండలతో దొడ్డిదారిలో సారపాకలో ఓటు హక్కును నమోదు చేసుకుని ఇక్కడ పోటీ





చేయాలని డేగ కన్ను వేశారు. ఒక్క అధికార పార్టీలోనే మేము పోటీ చేస్తామంటే మేము పోటీ చేస్తామని పోటీపడుతున్నారు. వీరి వింత పోకడ అధికార పార్టీకు పెనుభారంగా మారింది. దీంతో కాంగ్రెస్‌లోనే వర్గపోరు మరలా రాజుకుంటుందనే గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి. ఇక్కడి వరకు ఇలా ఉంటే స్థానిక నాయకులు సైతం మాకు అన్యాయం చేస్తారా ..? మా గడ్డపై వీరి పెత్తనం ఏంటని బాహటంగానే వాగ్వివాదాలకు పాల్పడుతున్నట్లు వినికిడి. ఈ తరుణంలో కాంగ్రెస్ కుమ్ములాటలతో గట్టెక్కేది లేదని పలువురు రాజకీయ విశ్లేషకులు జోష్యం చెపుతున్నారు. దీనికి సాక్ష్యం ఇటీవల జరిగిన ఐటీసీ పీఎస్‌పీడీలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలేనని, ఇద్దరు మంత్రులు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, ఒక ఎమ్మెల్యేలు క్యాంపెయిన్ చేసినా అధికార పార్టీని ఇటువంటి వర్గపోరుతో గెలిపించుకోలేక పోయారని పేర్కొంటున్నారు. కానీ అధిష్టానం ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ సారైన సారపాకపై తమ పాగా వేసేందుకు కసరత్తులు చేస్తుంది. గుర్తింపు సంఘం ఎన్నికల్లో తగిలిన దెబ్బను అనుభవంగా తీసుకుని, వ్యూహాత్మకంగా ముందుకు వెళ్ళేందుకు కసరత్తులు చేస్తుంది.

**-హ్యాట్రిక్ దిశగా చందునాయక్ అడుగులు**

సారపాకలో సర్పంచ్ అంటే గుర్తుకు వచ్చేది ధరావత్ చందునాయక్‌నే. ఇతనికి రాజకీయ పార్టీలతో సంబంధం లేదు. ప్రజా సేవనే పరమావధిగా ముందుకు వెళ్తుంటారు. చాలా మంది తమ పదవి ఉన్నప్పుడే జనాల్లో ఉండి అనంతరం అడ్రస్సు లేకుండా కనుమరుగై మరలా ఎన్నికల సమయంలోనే దర్శనమిస్తుంటారు. కానీ ధరావత్ చందునాయక్ అనునిత్యం ప్రజల మధ్యనే గడిపే మనిషి, సమయపాలన లేకుండా అర్ధరాత్రి సైతం ఆపద అంటూ తలుపు తడితే స్పందించే గుణం కలిగిన వ్యక్తి అని జనాల్లోని మాట.

కారణం తన తండ్రి అయిన ధరావత్ రాజునాయక్ సైతం సుమారు 25 సంవత్సరాలు సర్పంచ్‌గా వ్యవహరించాడంటే అతిశయోక్తి కలుగకమానదు. ప్రజలకు వీరిపై ఉన్న విశ్వాసం. నమ్మకం ఇక్కడే అర్థం అవుతుంది. మచ్చుకు కొన్ని సంఘటనలు తీసుకుంటే 2006లో ధరావత్ చందునాయక్ టీడీపీ పార్టీ నుంచి రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రెండవ స్థాయి మెజార్టీ సాధించడం పట్ల టీడీపీ అధినేత, నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా చరవాణి ద్వారా సంప్రదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మరలా 2013లో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి అధికార పార్టీను సైతం చిత్తుగా ఓడించిన ఘనత ఈయన సొంతం. 8 యేండ్ల తరువాత విడుదల అయిన స్థానిక సంస్థల నోటిఫికేషన్‌తో చందునాయక్ అభిమానులు మళ్ళీ బరిలో నిలబడాలని ఒత్తిడి సైతం తీసుకువస్తున్నట్లు వినికిడి. అభిమానుల అభిప్రాయం మేరకు పార్టీలకు తారతమ్యం, ప్రోద్భలం లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా మరలా బరిలో చందునాయక్ ఉంటానని ఇటీవల వెల్లడించారు. దీంతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసే వారు కొంత సందిగ్ధంలో పడ్డారు. ధరావత్ చందునాయక్ బరిలో ఉంటే మన గెలుపు అసాధ్యమేనని అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. నిజానికి కూడా చందునాయక్ బరిలో ఉంటే ప్రజలు వేరే ఎవరికి కూడా మొగ్గు చూపరని రాజకీయ విశ్లేషకుల మాట. అధికార పార్టీ అండ, ఆర్థిక బలం ఉన్న వారిని సైతం ఇండిపెండెంట్‌గా నిలిచి గెలిచిన వ్యక్తిని ఢీ కొట్టడం అసాధ్యమేనంటూ బాహటంగానే పేర్కొంటున్నారు. దీంతో ధరావత్ చందునాయక్ విజయం లాంఛనమేనని, మూడోసారి సైతం సర్పంచ్‌గా గెలిచి హ్యాట్రిక్ కొడతాడని పేర్కొంటున్నారు. రాజకీయ విశ్లేషకుల అంచనాలకు తగ్గట్టుగానే చందునాయక్ తన రాజకీయ చతురతను వ్యూహాత్మకంగా ఉపయోగిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ సారైనా అధికార పార్టీ వ్యూహాలు ఫలించి సఫలీకృతులు అవుతారా ..? లేదా వర్గపోరుతో చతికిల పడతారా..? ఎవరూ ఊహించని వారు పాగా వేస్తారా ..? చివరి పాగా ఎవరు వేస్తారో తెలియడానికి ఎన్నికలు ముగిసే వరకు ఎదురు చూడాల్సిందే.

## గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించాలి

**- సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :




గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపీడీవో కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీవో శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిశాల రాములు, దామల్ల వెంకన్న, సదానందం, రంగా, వెంకటేశ్వర్లు, పి.రాములు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూలులో మహిళా దినోత్సవ వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సింగరేణి హైస్కూలు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులకు ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఈజీ స్వరూపారాణి, కళ్యాణి, వేణు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో 6 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :



మణుగూరు మండల కేంద్రంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 6 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేశారు. మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్ 1, వినాయకనగర్ 1, మండలంలోని సమితిసింగారంలో 4 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటుచేసినట్లు విద్యుత్‌శాఖ ఎస్ఈ మహేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ జీవన్‌కుమార్, ఏడీఈ ఉమారావు, కృష్ణయ్య, వెంకటరాజు, మధుసూదన్, రమేష్, ఖాసిం, శివ, బాబ్‌జానీ, ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీను, అప్పారావు, వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో హెల్త్‌క్యాంప్‌లు

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీనగర్‌లోని ఎంజేపీటీబీసీ(బాయ్స్), అంబేద్కర్‌సెంటర్‌లోని ఎంజేపీటీబీసీ(గర్ల్స్) హాస్టల్స్‌లో శుక్రవారం హెల్త్‌క్యాంప్‌లు నిర్వహించి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ నిశాంత్‌రావు మాట్లాడుతూ.. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్, రవి, సుమ, సౌభాగ్య, భవానీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :

మణుగూరు సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అయ్యే 11కేవీ అన్నారం ఫీడర్‌లో విద్యుత్‌తీగలకు తగిలే చెట్ల కొమ్మలు తొలగించేందుకు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మణుగూరు విద్యుత్‌శాఖ ఏఈడీఈ ఉమారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండలంలోని అన్నారం, కమలాపురం, చినరావిగూడెం గ్రామాలకు మాత్రమే ఉదయం 8గంటల నుంచి 10గంటలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు

**- సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్**

పినపాక ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహనాల్లో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించవద్దని ఇ బయ్యారం ఎస్సై రాజకుమార్ సూచించారు.మండల పరిధిలోని సీతారాంపురం గ్రామం వద్ద శుక్రవారం ఎస్సై రాజకుమార్ ఆదేశాలతో పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనాలకు సంబందించిన ధ్రువపత్రాలను పరిశీలించారు.తనిఖీలో భాగంగా వ్యవసాయ కూలీలను తరలిస్తున్న డీసీఎంలను ఆపి పరిమితిని మించి కూలీలను ఎక్కించవద్దని హెచ్చరించారు. పరిమితిని మించి కూలీలను వాహనాలలో తరలించినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.అదేవిదంగా వాహనాల వెనుక తప్పనిసరిగా రేడియం స్టిక్కర్ ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదం జరిగి ప్రాణాలు సైతం పోగొట్టుకోవడం జరుగుతుంది అన్నారు. ఆటోలలో పరిమితి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని వాహనాలతో పాటు ఇన్సూరెన్స్,లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## మహిళలపై హింసను వ్యతిరేకించాలి

**- పీవోడబ్ల్యూ రాష్ట్రనాయకురాలు వై.జానకి**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :




మహిళలపై హింసను వ్యతిరేకించాలని, సామాజిక, ఆర్థిక సమానత్వంపై పోరాడాలని పీవోడబ్ల్యూ రాష్ట్రనాయకురాలు వై.జానకి అన్నారు. ఆమె శుక్రవారం మణుగూరు ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జరిగిన మహిళా సదస్సులో పాల్గొని మాట్లాడారు. తమ శక్తికి మించి ఇంటి బయట శ్రమిస్తున్న మహిళలపట్ల అంతులేని వివక్ష కొనసాగుతుందన్నారు. ముఖ్యంగా దళితులు, మైనార్టీ వర్గాలకు చెందిన మహిలలు దాడులకు గురవుతున్నారని, కులాంతర, మతాంతర వివాహాల జంటలపై హింసాత్మక దాడులు జరుగుతున్నాయన్నారు. అనంతరం ఐఎఫ్‌టీయూ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే కార్యాలయం వరకు మహిళలు ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సమస్యలు పరిష్కరించాలని, అర్హులైన మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయాలని, చింతలక్ష్మీనగర్ గ్రామానికి తాగునీటితో పాటు మౌళికవసతులు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డీటీ రామారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షురాలు కోడి రాధ, సున్నం భూలక్ష్మి, రాపర్తి లక్ష్మి, జక్కుల రాజబాబు, అచ్చమ్మ, కృపారాణి, కమల, రాజేశ్వరి, విజయలక్ష్మి, నర్సమ్మ, కుమారి, సంధ్య, రమ, ఎస్కే నాసర్‌పాషా, మిడిదొడ్ల నాగేశ్వరరావు, రవి, మంగీలాల్, నాగార్జున, వెంకటేశ్వర్లు, భద్రం, బన్నీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయాలి

**- పినపాక నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి బోయిళ్ల వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి7 :

ఈ నెల 9న పినపాక నియోజకవర్గ కేంద్రం మణుగూరులో నిర్వహించనున్న మాదిగల డప్పుల ప్రదర్శనను జయప్రదం చేయాలని పినపాక నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి బోయిళ్ల వెంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం మణుగూరు ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు మోదుగ వెంకటేశ్వరరావు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మహాజన నేత, పద్మశ్రీ మంద కృష్ణమాదిగ పిలుపులో భాగంగా జస్టిస్ షమీమ్ అక్తర్ కమీషన్ రిపోర్టులో అవకతవకలను సరిచేయాలని, షెడ్యూల్ కులాల వర్గీకరణ మూడు గ్రూపులుగా కాకుండా ఏ, బీ, సీ, డీ నాలుగు గ్రూపులుగా విభజించాలని డిమాండ్ చేస్తూ డప్పుల ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రభుత్వం మాదిగ ఎమ్మెల్యేలలో ఇద్దరు ఎమ్మెల్యేలకు క్యాబినెట్‌లో మంత్రి పదవి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ఇన్‌చార్జి కొమ్ము హుస్సేన్ మాదిగ, చిట్యాల రజిత మాదిగ, ఉసికెల కొండయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..

- జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన
- ఘనంగా మహిళా దినోత్సవ సంబురాలు..

టేకులపల్లి,మార్చి7, ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భం గా ఈరోజు టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐ ఎస్ జి ఎఫ్), ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఏ క్షణంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేస్తే అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని అన్నిటిలో మహిళా శక్తి గొప్పదన్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత లెనినా తో పాటు, నవీన్ సబితా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రమీల నాగరాజు లకు సన్మానం చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, సీడీపీఓ తార, స్కూల్ హెచ్.ఎం. జ్యోతిరాణి, టీచర్ పద్మ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి,విజయ, అంజలి,నసీంమ్ పాషా, కళ్యాణి, శ్రీదేవి లను కూడా సన్మానం చేశారు. ఐ ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీం లు సారధ్యం వహించారు.

## మహిళ దినోత్సవ శుభాకాంక్షలు:మాజీ ఎమ్మెల్యే హరి ప్రియ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు నియోజకవర్గ మహిళలకు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయ క్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత,చట్టసభలలో 33 శాతం రిజర్వేషన్స్ కల్పనకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్తశుద్ధితో కృషి చేశారన్నారు. మహిళలపై వేధింపులు,అఘాయిత్యాలు,దాడులను అరికట్టేందుకు షీటీమ్స్ ఏర్పాటు చేసి పకడ్బందీగ అమలుపర్చారన్నారు.ఆడబిడ్డలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు,బాల్య వివాహాలను అరికట్టేందుకు పెద్ద సంఖ్యలో గురుకులాలను, మహిళా విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పారని,విదేశాలలో విద్యనభ్యసించేందుకు గాను 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందజేశారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముభారక్ పథకాలను ప్రవేశపెట్టి 1,00,116 రూపాయలను కేసీఆర్ ప్రభుత్వం ఉచితంగా అందజేశామని అన్నారు.విద్యా, ఉద్యోగ రంగాలలో 33 రిజర్వేషన్స్ ను చిత్తశుద్ధితో అమలు చేశారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మహిళలకు చట్టసభలలో 33 రిజర్వేషన్స్ అమలు చేయాలంటూ అసెంబ్లీలో కేసీఆర్ తీర్మానం తీర్మానం చేయించడమే కాక ప్రధాని నరేంద్రమోడీని కలిసి వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు.అదేవిధంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగి కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచారని పేర్కొన్నారు.

## రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభను జయప్రదం చేయండి

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త:

ఈనెల 11న ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగే సిపిఐ(ఎం ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి,ప్రతిఘటన పోరాట రథసారథి అమరుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న)9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం ఇల్లెందు సి హెచ్ పి బస్తీలో పోస్టర్లను ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు, ఎండి.రాసుద్దిన్ మాట్లాడుతూ చార్ మజుందార్ రాజకీయాలతో ప్రభావితమై డిగ్రీ 3వ సంవత్సరం చదువుని వదిలేసి అజ్ఞాత జీవితం చేపట్టాడని అన్నారు.కామ్రేడ్ రవన్న అప్పటినుండి 2016 మార్చి 9న తుది శ్వాస వదిలే వరకు 47సంవత్సరాలు కఠోర రహస్య జీవితాన్ని గడిపాడని అన్నారు.అతివాద, మితవాదానికి వ్యతిరేకంగా రవన్న పోరాడారని అన్నారు. అలాంటి వారి గొప్ప ఆశయాలను కొనసాగించే వరకు మనమంతా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు నాయకులు కొండపల్లి శ్రీనివాస్,ఆదేర్ల అంజయ్య,బాలు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బూడియా బాపూ జాత

టేకులపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:



బుడియా బాపు జాతరలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గిరిజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి . హత్తి రామ్ నాయక్ .శుక్రవార లక్ష్మ తండా సూర్య తండా లో జరిగిన బూడియ బాపూ ( బాలాజీ బాపూ) రంగుండ్ల హాలియ మండలము నల్గొండ జిల్లాలో స్వయం భూవుగా వెలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి ఆసీసులు పొందిన బాల బ్రమ్మ చారి బుదియా బాపూ జాతర భోఘ్ భండారో పూజా బనోత్ సక్రం సాధు సేవా సాధు రాజు సాధువుల ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది ఉదయం భోగ పూజా అనంతరం వివిధ తండాలలోని భక్తులు తమ మొక్కుబడులు తీర్చుకున్నారారు వారు కూడా స్వామివారికి నైవేద్యంగా పాయసం గోధుమ రొట్టెల చూరి నెయ్యితో భోగ సమర్పిస్తారు రంగు రంగుల జండలతో డోలు సన్నాయి వాయుధ్యాలతో ఊరేగింపుగా గుడి దగ్గర వచ్చి జండాలు సమర్పించారు ఆట పాటలతో డప్పు నృత్యాలతో అంగరంగ వైభవంగా జతర కొనసాగింది ఈ కార్యక్రమంలో తండా పెద్దలు ఈ మాజి సర్పంచ్ బానోత్ ఆల్య నాయక్, లక్పతి నాయక్, భవసింగ్ నాయక్ ,బీజేపీ నాయకులు దరావత్ బాలాజీ నాయక్, శంభు నాయక్, సురేష్ నాయక్ ,శంకర్ నాయక్ ,చందూలాల్ ,వివిధ తండా నాయకులు ,మహిళలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

టేకులపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి నుండి ఫస్ట్ తారీకు వేతనాలు చెల్లిస్తామని ప్రకటించి రెండు నెలలుగా పెండింగ్ శాలరీలు ఇవ్వకపోవడం దారుణమని వెంటనే పెండింగ్ శాలరీ విడుదల చేయాలని టేకులపల్లి ఎంపీడీవో కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సతీష్, మండల అధ్యక్షులు బాధవత్ వీరన్న ,మండల ప్రధాన కార్యదర్శి బోడా ప్రవీణ్ ,సిఐటియు మండల నాయకులు కడుతుల వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది శివ, బోడకా, వెంకటేష్, బాలాజీ, నాను, అనిల్ ,చింగి పాల్గొన్నారు.

## నూతన ట్రాలీ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి , మార్చి 7, ప్రభాతవార్త:



ప్రజా పరిషత్ టేకులపల్లి కార్యాలయం నందు రూరల్ ట్రాన్స్పోరటేషన్ 18 19 స్కిం ద్వారా వచ్చిన టాటా ఇంట్రా వి 30 నూతన ట్రాలీ ని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ట్రాలీ లబ్ది పొందిన లచ్చ తండా గ్రామానికి చెందిన బానోత్ అశోక్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు, ముద్దనూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆర్యవైశ్య సత్రంలో మహిళా దినోత్సవ వేడుకలు

ఇల్లందు టౌన్, మార్చి 7, ప్రభాతవార్త:



మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్యవైశ్య సత్రంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మహిళా రైతు, వైద్యులు, ఉపాధ్యాయులు, ఇతర ప్రముఖులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆట, పాటలతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగ సభ్యులు పుల్లూరు జ్యోతి, యెలుగూరి జయశ్రీ, అర్వపల్లి విజయలక్ష్మి, కండే సావిత్రి, పొద్దుటూరు మణి, కటకం అలేఖ్య, బోనగిరి కల్పన, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, వాసవి క్లబ్ అధ్యక్షులు బోనగిరి రవి కిరణ్, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కటకం సత్యేంద్ర కుమార్, తీర్థాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిట్టు బాటు ధరకే కోల్ టెండర్లు వేయాలి

టేకులపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో కోల్ ట్రాన్స్ పోర్ట్ టెండర్లు గిట్టుబాటు ధరకే వేయాలని కోయగూడెం టిప్పర్ లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు తెలిపారు. గుక్రవారం అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... కోమగుండెం ఓ.సి. నుంచి రుద్రంపూర్ సిహెచ్ పి కి కోల్ ట్రాన్స్ పోర్ట్ టెండరు షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఈ టెండరును 1 టన్నుకి / 176 50 రూలు చెల్లించే విధంగా కాంట్రాక్టర్లు టెండరు వేయాలని అసోసియేషన్ ఈ సమావేశంలో తీర్మానం చేశారని తెలిపారు. టెండర్ను ఈ రేటుకు వేసి అసోసియేషన్ కి సహకరించాలని కోరారు. దీనిని విస్మరించి టెండర్ దక్కించుకునే స్వార్థంలో తక్కువ రేట్ కి వేసి కాంట్యాడర్లు అందరికి తి విషయాన్ని లిఖితపూర్వకం ముగా తెలియ జేస్తారని తెలిపారు. ఈ టెండరును ఈ రేట్ ను వేసి అసోషియేషన్ సహకరించాలని కోరారు. దీనిని విస్మరించి టెండరు దక్కిం చుకునే స్వార్థంలో తక్కువ రేట్ కి టెండరు వేస్తే బొగ్గు రవాణాను అడ్డుకుంటామని తెలపారు. గతంలో కొయగూడెం ఓసినుంచి ఇల్లందు హెచ్ పి కి తక్కువ రేటుకు వేసిన టెండరును 3నెలలపాటు అడ్డుకున్నామని తెలిపారు . తరువాత ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహాకారంతో ప్రభుత్వ పెద్దలు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో కాంట్రాక్టర్లు, లారీ ఓనర్లతో చర్చలు జరపాలని ఈ ఒక్క టెండర్ ని కొనసాగించామని తెలిపారు . తదుపతి టెండర్లలలో అసోషియేషన్ కు గిట్టుబాటు ధర చెల్లించేలా తమ వంతు సహకారం అందిస్తామని హామి యిచ్చారని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీల వ్యవస్థను నిర్వీర్యం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్, వీరన్న, సురేష్, నరేష్, బాలకృష్ణ, మల్లేష్, లక్ష్మీనారాయణ తదితరులుపాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

దమ్మపేట, మార్చి 07 ప్రభాతవార్త:



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రం దమ్మపేటలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రభుత్వ అధికారులు, పారిశుధ్య కార్మికులు, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రధాన రహదారులకు రోడ్లకు ఇరువైపులా గల చెత్తా చెదారాన్ని పరిశుభ్రం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే మన ఆరోగ్యమే కాకుండా మన సమాజం కూడా శుభ్రంగా ఉంటుందని అన్నారు. కార్మిక సోదరులు కూడా ఎంతో కష్టపడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విశేషంగా కృషిచేస్తున్నారని అన్నారు. పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం కొందరి బాధ్యత మాత్రమే కాకుండా ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచి పంచాయతీ సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుక

అశ్వారావుపేట రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:



స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళ దినోత్స వ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ వైద్యశాల సివిల్ సర్జన్ డాక్టర్ రాధా రుక్మిణి, డాక్టర్ ఎండి ఆశియా మైబీన్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రమంలో మహిళా సాధికారత ప్రాముఖ్యతపై, ఆడ పిల్లల గురించి, వారి ఆరోగ్యంపై వక్తలు ప్రసంగించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మహిళల యొక్క ప్రాముఖ్యత, ముఖ్యంగా వ్యవసాయ రంగంలో వారి ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం కళాశాలలోని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్‌లో నిర్వహించగా డాక్టర్ నాగాంజలి, డాక్టర్ పావని, డాక్టర్ శిరీష, డాక్టర్ నీలిమ, జంబమ్మ, రూప్సీ, జయమ్మ, కళాశాల విద్యార్థినిలు , మహిళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు

దమ్మపేట, మార్చి 07 ప్రభాతవార్త:

మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు జరుగుతున్న నేపథ్యంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఆలమూరు కామేశ్వరరావు శుక్రవారం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అల్పాహారం ఏర్పాటు చేసినందుకు గాను హైస్కూల్ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాని నాగ ప్రసాద్, గండుగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర వసంతరావు, ఇటికె శాంతి తదితరులు పాల్గొన్నారు.



## రాయల రవన్న వర్ధంతి సభను జయప్రదం చేయండి

దమ్మపేట, మార్చి 07 ప్రభాతవార్త:



ఈనెల 9న ఖమ్మంలో జరుగు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని లింగాలపల్లి, గొర్రెగుట్ట, గురవాయిగూడెం గ్రామాలలో వర్ధంతి సభల పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమర్లపూడి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో రవన్న విప్లవోద్యమ నాయకుడని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు దశాబ్దాలకు పైగా సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటి నాయకునిగా పనిచేశారని అన్నారు. ఏజెన్సీ ఉద్యమానికి పునాదులు వేస్తూ తీవ్ర కృషిచేశారని, ఆనాడు పార్టీ అప్పగించిన ఏజెన్సీ ప్రతిఘటన దళాల రక్షణకు వాటిని నిలబెట్టుటకు శత్రువు దాడులను ఎదుర్కొని దళాలను, ఉద్యమాన్ని నెలబెట్టడానికి తన జీవితాంతం కృషిచేశారని అన్నారు. అలాంటి నాయకుడని 9వ వర్ధంతి సభ ఖమ్మంలో జరుగుతుందని కావున పెద్ద ఎత్తున ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తాటి సత్యం, రాముడు, సోయం లక్ష్మయ్య, నాగేశ్వరావు, కుంజ శ్రీను, ముత్యాలరావు, కుంజ పాపారావు, కీసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి**

దమ్మపేట, మార్చి 07 ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేసి కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పంచాయతీల్లో పలు రకాల పారిశుధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలకు అందిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధచూపడం లేదన్నారు. కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించి రెండు నెలలు అవుతున్నా ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. బడ్జెట్‌లో పంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే విధంగా సిఎం చొరవ తీసుకోవాలని, బకాయి వేతనాల జాప్యంను వీడి నిలిచిపోయిన వేతనాలు విడుదల చేయాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్‌యూనియన్ నాయకులు విజయలక్ష్మి, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళకు ఎమ్మెల్యే జారె భూమిపూజ

అశ్వారావుపేట అర్బన్, మార్చి 07 ప్రభాతవార్త:

మండల పరిధిలోని పాతరెడ్డిగూడెం పంచాయతీలో లబ్దిదారులకు మంజూరి కాబడిన ఇందిరమ్మ ఇళ్ళకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం భూమిపూజ చేసి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఒకే విడతలో అర్హులైన పేదలకు సొంతింటి కలను నెరవేర్చడానికి ఇందిరమ్మ గృహాలను నిర్మించి ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, హౌసింగ్ ఎఇ సుబ్రహ్మణ్యం, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## జూనియర్ సివిల్ జడ్జికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ

దమ్మపేట రూరల్ ,మార్చి 7 ప్రభాతవార్త :



తెలంగాణా హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం దమ్మపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు సివిల్ జడ్జిగా నియమితులైన జి.భవాని కి శుక్రవారం మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు ,మాజీ ఉపసర్పంచ్ లు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ తన విధి నిర్వహణ లో ఎటువంటి అసమానతలు లేకుండా వ్యవహరిస్తానని , అభినందనలు తెలిపిన వారికి న్యాయవాద సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:




గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ పంచాయతీల్లో పలు రకాల పారిశుధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలకు అందిస్తున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధచూపడం లేదన్నారు. కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించి రెండు నెలలు అవుతున్నా ఆ వాగ్దానాన్ని అమలు చేయలేదన్నారు. బడ్జెట్‌లో పంచాయతీ కార్మికుల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించే విధంగా సిఎం చొరవ తీసుకోవాలని, బకాయి వేతనాల జాప్యంను వీడి నిలిచిపోయిన వేతనాలు విడుదల చేయాలని, ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కేశుపాక నర్సింహారావు, వర్కర్స్‌యూనియన్ మండల అధ్యక్షులు యాదగిరి వెంకటప్పయ్య, ముత్తారావు, విజయ్, సీతారాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం

అశ్వారావుపేట రూరల్, మార్చి 07 ప్రభాతవార్త:



మండల కేంద్రం అశ్వారావుపేటలో గల వ్యవసాయ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆచార్య ఎన్‌జి రంగ అగ్రికల్చర్ యూనివర్సిటీ నందు డీన్ ఆఫ్ అగ్రికల్చర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన డాక్టర్ జె కృష్ణప్రసాద్ పాల్గొని జెఆర్ఎఫ్ పోటీ పరీక్ష సన్నద్ధతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ విభాగం ఇంచార్జి కె కోటేశ్వర్ సమన్వయ పరచగా అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ అధ్యక్షత వహించారు. కాగా కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రావణ్ ఉమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ పి శ్రీలత, డాక్టర్ శిరీష, కృష్ణతేజ, దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి



<u>*కారేపల్లి మార్చి 7 ప్రభాతవార్త*</u>

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెలా గ్రీన్ ఛానల ద్వారా 2025 జనవరి 1 నుండి వేతనాలు చెల్లిస్తామని ప్రకటించిన విధంగా వేతనాలు చెల్లించాలని, కోరుతూ శుక్రవారం గ్రామపంచాయతీ సిబ్బంది యూనియన్ నాయకులు ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ ఎస్.టి.ఓ. లలో నిలిచిపోయినాను బకాయి వేతనాలు విడుదల చేయాలని, పంచాయతీల బ్యాంక్ ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తివేయాలని, కోరారు. ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక్కపూట పని కల్పించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో వివి రకాల పారిశుధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలందిస్తున్నట్టు తెలిపారు. పంచాయితీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ప్రకటన చేయడంతో పంచాయితీ కార్మికుల కుటుంబాలలో ఆనందోత్సాహాన్ని కల్పించిందన్నారు. అయితే ప్రభుత్వం 2025 జనవరి 1 నుండి కార్మికుల వేతనాలను చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం కార్మికుల వేతనాలు చెల్లించలేదన్నారు. 2 నెలలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులు నిరాశకు గురవుతున్నట్లు తెలిపారు తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని, పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాల చెల్లింపుకై రాష్ట్ర ప్రభుత్వం 2025 జనవరి 19న రూ.149 కోట్లను విడుదల చేసిన పంచాయితీల నుండి పంపిన చెక్కులు ఎస్టఓలలో నిలిచిపోయి కార్మికులకు వేతనాలు అందని పరిస్థితి ఏర్పడిందన్నారు. పంచాయితీల అకౌంట్ నుండి వేతనాలు చెల్లించేందుకు వీలులేకుండా పంచాయితీల బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేయడం వల్ల కార్మికులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.తమరు జోక్యం చేసుకొని పైన పేర్కొనబడిన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళగలరని, రాష్ట్ర బడ్జెట్ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని, ఎస్టఓలలో నిలిచిపోయిన వేతనాల బిల్లులను రిలీజ్ చేయించాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నేత నరేంద్ర యూనియన్ నాయకులు హుస్సేను శ్రీను ఉపేందర్ గౌతం గణేష్ రమేష్ రాధ చరణ్ నంద మంగ పాల్గొన్నారు.

# ఉచిత బస్ మహిళలకు కించ పర్చేలా మారింది

<u>*కారేపల్లి మార్చి 7 ప్రభాతవార్త :*</u>

పేదలకు నిత్యావసర వస్తువులు అందించే ప్రజాపంపిణి వ్యవస్థకు నిధులు తగ్గించి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ విమర్శించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని కారేపల్లి మండలం గాంధీనగర్‌లో ఈసం లక్ష్మి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈసదస్సులో ఐద్వా నేత మెరుగు రమణ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య చీలికలు తేవటానికి మను ధర్మాన్ని ముందుకు తీసుకవస్తుందన్నారు.




కుల, లింగ వివక్ష అంతర్భాగమైన మనుధర్మంతో తన పబ్బం గడుపుకోవాలని చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్ పథకం ఆహ్వానించదగిన్కదెనా బస్ సంఖ్య పెంచకుండా మహిళలను కించపరిచేలా ఉచిత బస్ ఉందన్నారు. ప్రతి గ్రామానికి బస్‌లను నడపాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఉచిత బస్, ఉచిత కరెంట్ లను మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఫాషన్ పెరేడ్ లకు మహిళ దినోత్సవం వేడుక కాకుడదని, మహిళ హక్కుల కోసం గళం విప్పేదిగా ఉండాలన్నారు. సదస్సుకుమందు గాంధీనగర్ మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు కే.నీలిమ, బీ.అచ్చమ్మ, కే.సుజాత, జీ.జగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్‌కు సాంకేతిక సలహా మండలి

# అనుమతుల కోసం కృషి చేయాలి

**ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ఈ బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



<u>*వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:*</u>

ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలో 415621 ఎకరాలకు సాగునీటిని మరో 389366 ఎకరాలను స్థిరీకరించడానికి చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయుటకు కేంద్ర సాంకేతిక సలహా మండలి అభ్యంతరాలను నివృతినత చేసి సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ బ్యారేజి తక్షణమే పూర్తి చేయుటకు అవసరమైన రూ.10వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో తెలంగాణ రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు తరలింపు కోసం ఖమ్మం జిల్లా ప్రజలు అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర ఉందని అన్నారు. 2005 డిసెంబర్31 దుమ్ముగూడెం ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన జరిగిన నేటి వరకు దుమ్ముగూడెం ప్రాజెక్ట్ పూర్తికావడం లేదు అన్నారు. 2016లో కెసిఆర్ ప్రభుత్వం 2005 డిజైన్ మార్చి సీతారామ ఎత్తిపోతల పథకంతో పాటు సీతమ్మ బ్యారేజి నిర్మాణం కోసం డిజైన్ చేసి దానికి తగిన అంచనాలు తయారు చేసిన కేంద్ర సంస్థలు అనుమతులు ఆలస్యంతో పాటు నిధులు కేటాయింపులు పూర్తిస్థాయిలో చేయకపోవడం వలన సీతారామ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి రాలేదని, తాత్కాలిక ఉపశమనం కలిగించే ప్రయత్నం కొన్ని మండలాల్లో సాగునీరు అందించేందుకు అవకాశం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ భూసేకరణ పూర్తి చేయలేదు. ప్రధాన కాల్వలు నిర్మాణం లేదు. అండర్ టెనెల్ నిర్మాణం కావాలి. సాంకేతిక సలహా మండలి అమనుతుల సమస్య పరిష్కారం కావాలి. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో రూ.10వేల కోట్లు కేటాయించాలి. అప్పుడు మాత్రమే ఖమ్మం జిల్లాలో పాలేరుకు గోదావరి జలాలు అనుసంధానం పూర్తి చేయుటకు అవకాశం ఉందని అన్నారు. గోదావరి జలాలు తరలింపులో కరువు మండలాలు, సాగునీటి ప్రాజెక్టులు పరిధిలో లేని ప్రాంతాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, రైతు సంఘం సీనియర్ నాయకులు కొణిదెన కోటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయాణ, వనమా చిన్న సత్యనారాయణ, అమరనేని వెంకటేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు వెంపటి రాజా, కార్యదర్శి ఆళ్ళ శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాసరావు, రాజేంద్రప్రసాద్, ధర్మారావు, వడ్లమూడి మధు తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ఆలోచనలు లేని స్థితిని ధ్యానం ద్వారా పొందుతాం

<u>*కారేపల్లి మార్చి 7 ప్రభాత వార్త:*</u>



ఆలోచనలు లేని స్థితిని శ్వాస మీద ధ్యాస ద్వారా పొందగలుగుతామని పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ మూమెంట్ జిల్లా అధ్యక్షురాలు కాటేపల్లి శైలజ అన్నారు. మండలం లోని కారేపల్లి క్రాస్ రోడ్,రామలింగాపురం, విశ్వనాథపల్లి, ప్రభుత్వ పాఠశాలలలో శుక్రవారం పర్యటించి ప్రజలకు, విద్యార్థులకు ధ్యానం చేయడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరి ఇంట్లో వారు ఉంటూ ధ్యానం ఎలా సులువుగా చేయాలని విషయంపై గ్రామాలలో పర్యటించి ప్రజలకు వివరిస్తున్నట్లు చెప్పారు.ఆధ్యాత్మికత అనేది మానవుని ప్రాథమిక అవసరమన్నారు. ప్రతిరోజు కొద్దిసేపు ధ్యానం చేయడం వల్ల ఆత్మజ్ఞానం, ముక్తి,సజ్జన సాంగత్యం,సంజీవినిలా ధ్యాస పనిచేస్తుందన్నారు.ధ్యానంతో మనం మన గురించి మన ఆధ్యాత్మికత గురించి మరింతగా తెలుసుకోవచ్చన్నారు. అదేవిధంగా భావోద్వేగ మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చన్నారు. మండల కన్వీనర్ ముక్క స్వరాజ్యలక్ష్మి, వైరా మండల కన్వీనర్ నల్లమోతు రమ,మండల కో కన్వీనర్ రావూరి సుజాత,సభ్యురాలు తమ్మిని జ్యోతి,బాణాల ఉష,ఈర్జాల ముత్తిలింగ,బానోతు రూప,పగడాలు పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలతో సతమతమవుతున్న ఇందిరమ్మ కాలనీవాసులు

**12న మున్సిపాలిటీ వద్దజరుగు ధర్నాను జయప్రదం చేయండి**

<u>*వైరా, ఫిబ్రవరి07,ప్రభాతవార్త:*</u>



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీవా సులు పలురకాల సమస్యలత సతమతమవు తున్నారని, నివాసం ఉంటున్న వారికి ఇళ్ళ స్థలాల పట్టాలు, ప్రభుత్వం అందించలేదని, ఇంటి నెంబర్లు కేటాయించలేదని, ఇళ్ళు ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని, వర్షాకాలం వస్తే వరదలతో కాలనీ మునిగి పోతుందని స్థానికులు సిపిఐ(ఎం) బృందం పర్యటన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రంతో పాటు పట్టణ నాయకులు కొంగర సుధాకర్, షేక్ నాగుల్‌పాషా, గుడిమెట్ల మోహన్‌రావు ఇందిరమ్మ కాలనీలో పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రతి సంవత్సరం కాలనీ వరద ముంపుకు గురవుతుందని, వరదలు వచ్చినప్పుడు పునరావాస కేంద్రాలకు తరలించడం, రెండు కేజీల బియ్యం, రెండు దుప్పట్లు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆరోపించారు. వరదనీరు ప్రవహించే వాగులో విపరీతంగా చెట్లు పెరిగాయని, వాగులో పెరిగిన చెట్లు తొలగించి పూడిక తీయాలని, రేషన్‌కార్డులు, వితంతు, వృద్ధాప్య పెన్షన్లు అందక పేదవాళ్ళు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. పేదలందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ కాలనీలో నెలకొన్న సమస్యలపై మున్సిపాల్ అధికారులు స్పందించి పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో 12వ తేదీన మున్సిపాలిటీ వద్ద జరుగు మహాధర్నాలో ప్రజలదరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సతీష్‌గౌడ్, సతీష్‌చారి, భూక్యా వెంకటేశ్వర్లు, రమేష్, ప్రసాద్, లక్ష్మి, మీరాబి తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు మొత్తం చీకటిమయం

- గోల్‌మాల్ అయిన స్త్రీ నిధి ఋణాలు..
- నిజాయితీకి నిందలా..?
- మండలంలో కోట్ల రూపాయల కుంభకోణం
- పనితీరు మార్చుకోవాలన్నందుకు పరోక్ష దాడి..
- వారు చేస్తున్న ఆరోపణ అవాస్తవం...
- అవినీతి చిట్టా.. అధికారుల దృష్టికి...
- సొమ్ము రికవరీ చేసే వరకు ఉపేక్షించేది లేదు..
- మీడియా సమావేశంలో ఏపిఎం బీరవల్లి రాంబాబు

కల్లూరు, మార్చి 06, ప్రభాతవార్త



మండలంలో స్త్రీ నిధి ఋణాలు గోల్‌మాల్ అయ్యాయని, సెర్ఫ్‌లో పనిచేస్తున్న కొంత మంది అధికారులు డ్వాక్రా సభ్యుల నుంచి స్త్రీ నిధి ఋణాలు రికవరీ చేసినప్పటికి జమ చేయకపోవడంతో ప్రశ్నించినందుకు కావాలనే నిందారోపణ చేస్తున్నారని స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపిఎం బీరవల్లి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 31 గ్రామ పంచాయితీలకు 7 క్లస్టర్లు ఉన్నాయని 46 మంది గ్రామదీపికలు పనిచేస్తున్నారని తెలిపారు. 1693 డ్వాక్రా గ్రూప్‌లు ఉండగా అధికారుల నిర్లక్ష్యం వలన 900 గ్రూప్‌లు మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు. ఉన్న గ్రూప్‌లలో స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా కాకపోవడంతో అనుమానంవచ్చి ఒక క్లస్టర్‌ని ఆడిట్ చేయించడం జరిగిందని తెలిపారు. ఆడిట్‌లో సుమారు 54 లక్షల



రూపాయలు గోల్ మాల్ జరిగినట్లు నిర్ధారించడం జరిగిందని అన్నారు. అందులో కొంత మంది ఉద్యోగులు తప్పు చేసినట్లు ఒప్పుకుని రికవరీ చేస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు. ఈ క్రమంలో శ్రీనిధి రుణాలు రికవరీ చేయడం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నిధులు రికవరీ చేయాలని ఆదేశించడంతో సొమ్ము రికవరీ చేయాల్సి వస్తుందని అవినీతికి పాల్పడిన కొంత మంది ఉద్యోగులు కావాలనే దురుద్దేశంతో వారితో అసభ్యంగా మాట్లాడానని నిందలు వేస్తున్నారని అన్నారు. కానీ వారు ఆరోపిస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని కేవలం నిధి నిర్వహణ గురించి మాత్రమే మాట్లాడటం జరిగిందని తెలిపారు. పనితీరు సక్రమంగా లేని 15 మందికి మెమో జారీ చేయడంతో సమస్యని మరింత ఉదృతం చేస్తూ అసలు విషయాన్ని పక్కత్రోవ పట్టించే యత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో స్త్రీ నిధి రుణాలు అవకతవకలు జరిగినట్లు రికార్డు పరమైన ఆధారాలు ఉన్నట్లు తెలిపారు. ముందస్తుగానే మండలంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళానని తెలిపారు. ఏ పంచాయితీలో ఎంత అవినీతి జరిగిందో లెక్కలతో సహా జిల్లా కలెక్టర్, ప్రాజెక్టు డైరెక్టర్‌కి అందజేయనున్నట్లు తెలిపారు. ఎవరు ఎన్ని నిందలు వేసినా ఉన్నతాధికారుల సహకారంతో నిధులు రికవరీ చేపిస్తామని తెలిపారు. అయితే ఇంత అవినీతి జరుగుతుంటే గతి పది సంవత్సరాల నుండి సెర్ఫ్ అధికారులు ఎందుకు స్పందించలేదని మండలంలో చర్చనీయాంశంగా మారింది. అవినీతికి పాల్పడిన వారికి కొమ్ము కాశారా.. అనే అనుమానాలు రేకత్తిస్తున్నాయి. స్త్రీ నిధి ఋణాల అవకతకవల్లో ఎవరి ప్రమేయం ఎంతుందనేది తెలియాలంటే మండలంలో అన్ని క్లస్టర్లను నిష్పక్షపాతంగా ఆడిట్ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా ఆడిట్ జరిగితే కోట్ల రూపాయలు స్త్రీ నిధిలో జమ అవుతాయనిఅంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ పిడి దృష్టి సారించి స్త్రీ నిధి ఋణాలు రికవరీ చేయించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. వాస్తవాలను వెలికితీసే క్రమంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే.

# మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం..

- పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు లలిత

సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త :




అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఆవిర్భవించి, నేటికీ 114 సంవత్సరాల అయిందని, నాటి నుండి నేటి వరకు సమాజంలో మహిళలపై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయనీ, కానీ, తగ్గలేదని, హత్యలు, అత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయని, కనుక మహిళాపై జరుగుతున్న దాడులకు,పరువు హత్యలకు అత్యాచార్లకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు ) జిల్లా అధ్యక్షురాలు గోకినేపల్లి లలిత పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలోఅంతర్జాతీయ మహిళా పోరాట దినం మార్చి 8 సందర్భంగా సభను డివిజన్ అధ్యక్షురాలు గంట వెంకట నరసమ్మ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించి అనంతరం ప్రదర్శన చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల పసిపాపల నుండి పండు ముసలి వరకు ఎవరికీ రక్షణ లేదని మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలు నామమాత్రంగా ఉన్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ ఆర్జి కార్ హాస్పిటల్ లో జూనియర్ డాక్టర్ అభయ హత్య, అత్యాచారం ఘటనపై దేశవ్యాప్తంగా నిరసన నిరసన జ్వాలలు పెల్లుబికాయని,దోషులను శిక్షించాలని నిరవధికంగా ఆందోళన చేశారని,ఫలితంగా, దోషుల్లో ఒక్కరిని మాత్రమే బాధ్యులు చేసి, పోలీసులు ప్రభుత్వం చేతులు దులుపుకోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. బిల్ కిస్ భాను ఘటనకు బాధ్యులైన దోషాలను బిజెపి వారు సత్కరించి న వీరి నైజం మతతత్వ భావజాలానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఆడదంటే అబలకాదు సభలని సవాలు చేస్తూ మార్చి 8 స్ఫూర్తితో ముందుకు సాగుదాంఅని లలిత పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జె పరిమళ, సరోజినీ, అలివేలు ,కృష్ణవేణి, దుర్గ, జలాల్ బీ, భద్రమ్మ, విజయ, చెల్లమ్మ, బుల్లెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ళకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

- పైలెట్ ప్రాజెక్టుగా కొత్తూరు గ్రామం ఎంపిక
- పేదవాడి సొంతింటి కల సాకారం

సత్తుపల్లి మార్చి7 ప్రభాత వార్త :



పేద వాడి సొంత ఇంటి కల నెరవేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానం మేరకు సత్తుపల్లి నియోజకవర్గంలో కొత్తూరు గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టరాగమయి దయానంద్ ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారు. సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద ప్రభుత్వం 80 ఇల్లు మంజూరు చేయగా నియోజకవర్గంలో తొలిసారిగా ఇక్కడ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు భూమి పూజ చేశారు. అనంతరంజరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే తీరతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అన్ని దశలవారీగా నెరవేరుస్తున్నామని ఈరోజు దీనిలో భాగంగా పేదవాడి సొంత ఇంటి కల నెరవేర తొందని ఈ గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా 80 ఇళ్ల మంజూరు అయ్యాయని దగ్గరుండి లబ్ధిదారులు మంచిగా కట్టించుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఇంటి నిర్మాణానికి ఉచితంగా ఐదు లక్షల రూపాయలు దశల వారీగా ప్రభుత్వం లబ్ధిదారులు అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇల్లు మంజూరు చేసిందని అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు హౌసింగ్ శాఖ ఏఈ ఉమామహేశ్వరరావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి పద్మ కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షుడు శివ వేణు గాదె చెన్నారావు పార్టీ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి ఎండి కమల్ పాషా భీమిరెడ్డి సుబ్బారెడ్డి దొడ్డ శ్రీనివాసరావు జక్కుల ప్రభాకర్ రావు పార్టీ ప్రముఖులు గ్రామస్తులు లబ్ధిదారులు అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.




# సింగరేణి ఓసీల ప్రైవేటీకరణ వ్యతిరేకించండి..

- ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల

సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త:




కార్మికులు చేయి చేయి కలుపుదాం సింగరేణి సంస్థను కాపాడుకుందాం అనే నినాదంతో శుక్రవారంకిష్టారం ఓసి నందు గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్ ఆధ్వర్యాన వి.కె. ఓసి ప్రయివేటీకరణ చేయడం వ్యతిరేకిస్తూ గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్రాంచి కార్యదర్శి సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ యాజమాన్యం వికే ఓసి ప్రయివేటీకరణ చేయడానికి అవలంభిస్తున్న ఏకపక్ష నిర్ణయాల పట్ల అభ్యంతరం తెలుపుతూ ఆరు మార్చి 2003ఆనాడు చేసుకున్న ఒప్పందం ప్రకారం బొగ్గు ఉత్పత్తి సింగరేణి కార్మికులతో మాత్రమే చేయాలి అన్న నిబంధనను మరిచి కొంతమంది స్వలాభం కోసం యాజమాన్యం ఇష్టానుసారంగా అవలంభిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఎఐటియుసి ఆధ్వర్యాన ఈ నెల 10 న సాయంత్రం తలపెట్టిన జియం ఆఫీస్ ముందు ధర్నాను సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున తరలి రావలసిందిగా సుధాకర్ కోరుతున్నారు. సింగరేణి కంపెనీ కార్మికుల ద్వారా మటుకే నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని లేని పక్షంలో ఇంకా చాలా మంది కాంట్రాక్టర్ల మూలాన క్వాలిటీ లేని బొగ్గు ఉత్పత్తి ద్వారా సంస్థ ఉనికిని కోల్పోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా అన్ని కార్మికసంఘాలు ఏకతాటిపైన రావలసిన సమయం ఆసన్నమైనదని తెలుపుతూ అందర్నీ ఈ ధర్నా నందు పాల్గనవలసినదిగా కోరాతూ మైన్ మేనేజర్ బుడగం రామకృష్ణకి వినతి పత్రం అందచారు. ఈ సమావేశం నందు సత్తుపల్లి బ్రాంచి జాయింట్ కార్యదర్శి భరణి, బ్రాంచి కౌన్సిల్ మెంబర్ కోటేశ్వర రావు, మైనింగ్ స్టాఫ్ బాధ్యులు నాగేశ్వర రావు, వర్కమెన్ ఇనస్పెక్టర్ మోహన మురళి, మైన్స్ కమిటీ మెంబర్ వి వి రమణ, జనరల్ షిఫ్ట్ ఇంచార్జ అల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నీ సన్మానించిన లైవ్ స్వచ్ఛంద సంస్థ

సత్తుపల్లి మార్చి 7 ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లైవ్ స్వచ్ఛంద సేవా సంస్థ సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను శుక్రవారం సత్కరించింది. మహిళలు అన్నీ రంగాలలో రాణించాలని,ఇందుకు ప్రభుత్వ పరంగా తగిన ప్రోత్సాహాన్ని మహిళలకు అందచేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లను లైవ్ సంస్థ బాధ్యులు అభినందించి జ్ఞాపిక అందచేసారు. కార్యక్రమంలో లైవ్ బాధ్యులు రామకృష్ణ, మధుసూదన రాజు, పసుపులేటి నాగేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు ,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి,కమాల్ పాషా,దూదిపాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యులు కావాలి

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*



ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు భాగస్వామ్యులు కావాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు తమ వంతుగా కృషి చేయాలని ఆమె కోరారు. శుక్రవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ 2008లో ఏర్పాటు చేసిన నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఏకైక మోడల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అని ఆమె చెప్పారు. నేలకొండపల్లి పరిసరాల గ్రామాల నిరుపేద విద్యార్థుల కోసం ప్రభుత్వం రూ.12కోట్లతో పక్కా భవనాలను నిర్మించడం సంతోషదాయకమని ఆమె చెప్పారు. అధునాతన కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన క్రీడా మైదానం, గ్రంధాలయం, అలాగే విద్యార్థినీ, విద్యార్థులకు వేర్వేరుగా వసతిగృహాలు ఉన్నాయని ఆమె చెప్పారు. త్వరలోనే వసతి గృహాలు అందుబాటులోకి రాభోతున్నాయని ఆమె చెప్పారు. అన్ని రకాల వసతులతో కూడిన విశాలమైన భవనం, నిష్టాతులైన అధ్యాపక బృందం కళాశాలకు ఉందన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే మెరుగైన విద్య అందుతుందని ఆమె చెప్పారు. ఇంటర్మీడియేట్ పూర్తి చేసిన విద్యార్థులను స్దానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేర్పించాలని ఆమె చెప్పారు. కళాశాల అడ్మిషన్‌లతో పాటు అభివృద్దిలో పూర్వ విద్యార్థులు తమ వంతుగా సహకరించాలని ఆమె చెప్పారు. అనంతరం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడుగా వై.నర్సింహారావు, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు స్టాలిన్, కోశాధికారిగా బి.చిట్టెమ్మ, కార్యవర్గ సభ్యులుగా బి.శైలజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం కన్వీనర్ ఎన్.వెంకన్న, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.రమేష్, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ నారాయణస్వామి, ఇతర అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి రైతులు సుడిదోమ పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*



వరి రైతులు సుడిదోమ పట్ల అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం వరిపొలాలను సందర్శించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం వరి దుబ్బు చేసే దశ నుండి ఈనే దశలో ఉందని, ప్రస్తుతం ఉన్న వాతావరణంలో సుడిదోమ ఆశిస్తున్నట్లు గమనించడం జరిగిందని తెలియజేశారు. కావున, సకాలంలో దోమ వ్యాప్తి గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్ల, పెద్ద దోమలు నీటి పైభాగంలో దుబ్బుల మొదళ్ళ దగ్గర వుండి రసం పీల్చటం వలన పైరు లేత పసుపు వర్ణానికి మారుతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పొలంలో నీటిని గమనిస్తే తెట్టులాగా తేలియాడుతూ కనబడుతుందని వివరించారు. పైరు సుడులు సుడులుగా వలయాకారంలో ఎండిపోతూ ఉంటుందని తెలిపారు. ఉధృతి ఎక్కువైతే పొలం ఎండిపోయి పడిపోవటం, తాలు గింజలు ఏర్పడడం లేదా నూర్చినప్పుడు నూక అవ్వటం జరుగుతుందన్నారు. పొలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉన్నప్పుడుపగటి ఉష్ణోగ్రతలు 2530 డిగ్రీలు, రాత్రి ఉష్ణోగ్రతలు 2120ఖి సెల్సియస్ మధ్య ఉన్నప్పుడు, నత్రజనిని అధిక మోతాదులో వాడినప్పుడు, కాలి బాటలు తీయని పొలాల్లో పైరు తొలిదశలో ఆకులను ఆశించే పురుగుల నివారణకు ఈ పురుగు ఉధృతి ఎక్కువవుతుంది. నివారణకుతొలి దశలో ఎసిఫేట్ 75 యస్ పి 1.5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, ఉధృతి ఎక్కువగా ఉంటే డైనోటెఫ్యూరాన్ 20 యస్.జి. 0.4 గ్రా. లేదా బ్యూప్రొఫెజిన్ 1.6 మి.లీ. లేదా పైమెట్రోజైన్ 50 డబ్ల్యు.జి 0.60 గ్రా. లేదా ట్రైఫ్లూమెజో పైరిమ్ 0.485 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 40 + ఎథిప్రోల్ 40 డబ్ల్యుజి 0.25 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పురుగు మందులు పిచికారి చేసే ముందు పొలంలో నీటిని తగ్గించి, పాయలు తీసి మొక్కల మొదళ్ళపై పడేట్లు పిచికారి చేస్తే మంచి ఫలితాలుంటాయని తెలిపారు. అనంతరం పామాయిల్ సాగు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.

## 28న ధర్నా జయప్రదం చేయండి

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

బిల్డింగ్, ఇతర నిర్మాణ రంగాల వర్కర్స్ యూనియన్ సమస్యలు పరిష్కరించాలని, డిమాండ్ చేస్తూ.. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మార్చి 28వ తేదీన నిర్వహించబోయే ఛలో ఢిల్లీ, పార్లమెంట్ ఎదుట మహాధర్నాను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి గుండెపంగు మల్లేష్ అన్నారు. శుక్రవారం ఛలో ఢిల్లీ కరపత్రాలను సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, భవన నిర్మాణ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులను రద్దు చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మార్చి 28న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి మండలం నుండి వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భూక్య నరసింహ, వీరన్న, రవీందర్, బాన్సు, శ్రీకాంత్, నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## రవన్న ఆశయాలు కొనసాగిస్తాం..

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

ఏ తిరుమలాయపాలెం పిండిపోలు గ్రామంలో పుట్టి విద్యార్థి దశలోనే ఈ దేశంలో ఉన్నటువంటి అర్ధ వలస అర్ధ భూస్వామ్య వ్యవస్థను నిర్మూలించి ఆ స్థానంలో వ్యవసాయక విప్లవాన్ని ఇరుసుగా చేసుకుని కార్మిక వర్గ నాయకత్వాన నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించాలని భావించి అందుకు దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథాయే సరియైన మార్గమని, అది ప్రతిఘటన ఉద్యమ సిద్ధాంత అవగాహనతోనే వీలవుతుందని 1968లో అజ్ఞాతంలోకి వెళ్లాడు. గోదావరి లోయ పరివాహ ప్రాంతంలో ఆత్మరక్షణ దళాలు ఏర్పాటు చేసి ఆ దళాలకు అధిపతిగా ఉంటూ పేదలకు లక్షల లక్షలాది ఎకరాలు భూములు పంచడం జరిగిన్నారు. రవన్న ఎంచుకున్న కర్తవ్యాన్ని పరిపూర్తి చేయటం కోసం న్యూ డెమోక్రసీ కార్యకర్తలు ముందుకు కదలాలని అలా కదిలిన రోజే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ నాయకులు కాంపాటి మధు, గోపి అనిల్, గోపె నాగన్న, వెంకటయ్య, గోపి రమేష్, గోపి రవి, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

*కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) :*

వచ్చేవారం నుంచి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుందని పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించిందని, వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నామన్నారు. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోందన్నారు. ఇచ్చిన ప్రతి మాటను, హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కందాళ





*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*

ఇటీవల వివాహం చేసుకున్న ముజ్జుగూడెం గ్రామంకు చెందిన నూతన వధూవరులు సిరికొండ సతీష్, అనూషలను శుక్రవారం పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఆశీర్వదించారు. అలాగే, అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నూకల కోటేష్‌ను ఆయన పరామర్శించారు. అంతేకాక, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న షేక్.హుస్సేన్, రేష్మ కుమారుడు నజీర్‌ను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నాచేపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్‌ల అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, తన్నీరు సత్యనారాయణ, కోటి సైదారెడ్డి, జిల్లా, మండల బిఆర్ ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ది చెందాలి



*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*

మహిళలు అన్నిరంగాలలో అభివృద్ది సాధించాలని, ఆర్దికంగా చైతన్యవంతులు కావాలని నేలకొండపల్లి మదర్ థెరిస్సా మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీలత పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి లోని మదర్ థెరిస్సా కార్యాలయం నందు మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృత్తిలో ఉత్తమ సేవలను అందించిన వివోఏలు, సిబ్బంది, ఎంఎస్‌వోబిలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిసిలు పెద్దపాక వెంకటేశ్వరరావు, పి.నాగమణి, మోహన్‌రావు, మండల మదర్ థెరిస్సా సమాఖ్య కార్యదర్శి సుభద్ర, కోశాధికారి పద్మ, అకౌంటెట్ జయమ్మ, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మి, వివోఏలు రాణి, నాగమణి, శ్రీలక్ష్మి, విజయలక్ష్మి, రేష్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తకొత్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా బంద్

*నేలకొండపల్లి, మార్చి 7 ప్రభాతవార్త:*

ఈ నెల 8వ తేదీన కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు శుక్రవారం స్దానిక విలేకరులకు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మత్తులు, అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం, ఇతర పనుల చేపట్టనున్నారని ఆయన చెప్పారు. దీంతోసబ్‌స్టేషన్ పరిధిలో గల నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు,. తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన చెప్పారు. విద్యుత్ వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన చెప్పారు.

# వ్యవసాయ రంగాన్ని దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**- రుణమాఫీ నూరుశాతం అమలు చేయాలి**

పాల్వంచ టౌన్, ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆరోపించారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన పాల్వంచ మండల రైతు సంఘం ప్రథమ మహాసభలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత రైతు సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో బీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, నరటి రమేష్, వేములపల్లి శ్రీను, డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ, జకరయ్య, వైఎస్ గిరి, రైతు సంఘం నాయకులు కంగర అప్పారావు, బాణోత్ రంజిత్, జరుపుల మోహన్, బాదే చెన్నయ్య,ప్రడవల్లి క్రిష్ణ, భీమా నాయక్, ఆడెపు పెద్ద వెంకట్రామయ్య, ఆంగోత్ బాలాజీ, ఈసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరము పాల్వంచ మండలం రైతు సంఘం అధ్యక్షులుగా కంగర అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బాణోత్ రంజిత్ పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకన్నారు.



# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



పాల్వంచ రూరల్, మార్చి 7 - ప్రభాతవార్త: మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ నెల 10వ తేదీ సోమవారం ఆలయం ఆవరణలో హుండీ ఆదాయం లెక్కించడం జరుగుతుందని ఈవో తెలిపారు.

# ఎస్‌బిఐలో మహిళా దినోత్సవం



తల్లాడ, మార్చి 07, ప్రభాతవార్త: ఎస్‌బిఐ బ్యాంక్‌లో మహిళా దినోత్సవం ఒక రోజు ముందుగానే జరుపుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరగాల్సి ఉండగా సెలవు రోజు కావడంతో ఎస్‌బిఐ తల్లాడ శాఖ వారు ముందుగానే శుక్రవారం మహిళలను సన్మానించి చేతులు దులుపుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిస్తుండగా ఎస్‌బిఐ బ్యాంక్ వారు మాత్రం దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే చందాన శనివారం సెలవు దినం కావడంతో ముందుగానే కార్యక్రమం ఏర్పాటు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. సన్మానం పొందిన వారిలో మాజీ జట్పీటిసి నంబూరి కనకదుర్గ, తల్లాడ ఏపిఎం అశోక్‌రాణితో పాటు మరో మహిళ ఉండగా మేనేజర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం బాగుంది...

**- పాత పాల్వంచ హైస్కూల్‌ను సందర్శించిన కలెక్టర్**





పాల్వంచ టౌన్, మార్చి 7 - ప్రభాతవార్త: పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలను పరిశీలించారు. పిల్లలకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ గారు విద్యార్థులతో కలిసి కూర్చొని భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ, పిల్లలతో చాలా సన్నిహితంగా మాట్లాడి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు మంజూరు అయిన స్పోర్ట్స్ మెటీరియల్ కిట్లను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలును సరళతరం చేసేందుకు ప్రత్యేకంగా కిచెన్ షెడ్, మాదిరి పొయ్యి ఏర్పాటు, విద్యార్థులు భోజనం చేసేందుకు బల్లలు, బెంచీలు మరియు విద్యార్థులకు ప్రత్యేకంగా లంచ్ బాక్స్ తో కూడిన బ్యాగ్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించమని , సంబంధిత రిపోర్టును అందించమని జిల్లా విద్యాశాఖకు సూచించారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా కోఆర్డినేటర్ లు యస్. కె. సైదులు, ఎన్. సతీష్ కుమార్, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలి

***పంటలు ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా సాగునీటి సరఫరా చేయాలి***

***ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించాలి***

***కలెక్టర్ తో కలిసి అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి***



కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) : ప్రభుత్వ కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సాగు, త్రాగునీటి సరఫరా, మున్నేరు రిటైనింగు వాల్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రోడ్డు మరమ్మతు, అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు వేసిన పంటలో ఒక్క ఎకరం కూడా ఎండి పోవద్దని, పంట పొలాలకు అవసరమైన నీరు ప్రణాళికాబద్ధంగా రైతులకు అందించాలని అన్నారు. నాగార్జున సాగర్, పాలేరు రిజర్వాయర్లలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రి ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, నీరు వృధా కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. సాగునీరు విడుదల షెడ్యూల్ రైతులకు సమాచారం అందించాలని అన్నారు. భక్త రామదాసు, సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పాలేరు నియోజకవర్గంలో భూసేకరణ పెండింగ్ బిల్లుల సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో మంజూరైన చెక్ డ్యాంలకు ప్రతిపాదనలు తయారు చేసి యూ.టి. ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని మంత్రి ఆదేశించారు. నీటిపారుదల శాఖకు సంబంధించి పనులు గ్రౌండింగ్ అయ్యేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి 176 ఎకరాల భూమి సేకరించాల్సి ఉందని, భూములు కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని ఇచ్చి, భూసేకరణ చేసేలా అధికారులు రైతులతో చర్చలు జరపాలని అన్నారు. భూనిర్వాసితులకు అభివృద్ధి చేసిన భూములు ప్రత్యామ్నాయంగా అందించి త్వరగా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూమి సేకరణ చేయాలని మంత్రి సూచించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పనుల పురోగతిపై రోజువారి నివేదిక అందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. రిటైనింగ్ నిర్మాణ పురోగతిని ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎప్పటికప్పుడు నిర్మాణ అప్డేట్స్ తనకు అందజేయాలని మంత్రి అన్నారు. మున్నేరు నదికి నిర్మించాల్సిన 17 కిలోమీటర్ల రిటైనింగ్ వాల్ లో 7 కిలోమీటర్ల మేర ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ప్రస్తుతం ఇక్కడ పనులు లక్ష్యాల మేరకు వేగంగా జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి త్రాగునీటి సరఫరా ఇబ్బందులను పరిశీలించి క్షేత్ర వాస్తవిక నివేదిక అందించాలని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఒక్క గ్రామంలో కూడా త్రాగునీటి ఇబ్బంది ఉందని వార్త రావద్దని, మిషన్ భగీరథ ద్వారా లేదా స్థానిక వనరుల ద్వారా త్రాగునీటి సరఫరా పటిష్టంగా అందేలా కార్యాచరణ అమలు చేయాలని మంత్రి అన్నారు. మద్దులపల్లి మార్కెట్ రోడ్డు అభివృద్ధి కోసం అవసరమైన భూసేకరణ త్వరగా పూర్తిచేసి రోడ్లు భవనాల శాఖ అధికారులకు సదరు భూమి అప్పగించాలని మంత్రి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో ఎక్కడైనా పేదలు ఇండ్లు కోల్పోతే వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మంజూరు చేయాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ పరిధిలో వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్ల శాశ్వత మరమ్మత్తులు టెండర్లు చేపట్టి పనులు ప్రారంభించాలని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభించేలా కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించలేని పేదలు ఎవరైనా ఉంటే వారికి చేయూత నిచ్చి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వివిధ శాఖల ఇఇ లు యుగంధర్, అనన్య, పుష్పలత, వాణిశ్రీ, డిఇ లు, ఏఇలు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# బుర్ర మమతకు మంత్రి అభినందనలు.

.కూసుమంచి, మార్చి 7 (ప్రభాతవార్త) : మండలంలోని తురకగూడెం గ్రామంలో శుక్రవారం పాలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర పౌర సంబంధాల, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బుర్ర మమత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో మంత్రి మమతను ప్రత్యేకంగా అభినందించారు. అన్ని గ్రామాలకు సీసీ రోడ్డు నిర్మించడమే కాక త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుర్కగూడెం కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## కుల గణనలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేలో మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాదరావు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రమైన లక్ష్మీనగరంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక అత్యధిక బీసీ జనాభా కలిగిన ఏకైక సామాజిక వర్గం మున్నూరు కాపు కులస్తులు అని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో నిర్వహించిన కుల గణన సర్వేలో మున్నూరు కాపులు 28 లక్షలు ఉన్నట్లు లెక్కలు చెప్పగా, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం 13 లక్షల మంది మాత్రమే మున్నూరు కాపులు ఉన్నట్లుగా తప్పులతడక సర్వే నిర్వహించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులను సంఘటితం చేసేందుకు ఆత్మీయ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని ఈనెల 9వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గల కాపు సంక్షేమ భవన్‌లో ఈనెల తొమ్మిదవ తేదీ మున్నూరు కాపుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సమావేశానికి మున్నూరు కాపులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర జిల్లా నాయకులు కాసుల వెంకటేశ్వరరావు, కోల నరసయ్య, జోగం తారక్ (రామారావు), మతి నాగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు పత్తివాడ జగదీష్ కుమార్, కొండపల్లి నరేందర్, కెల్లా వెంకన్న, భైరెడ్డి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు సముచిత స్థానం

**-బర్ల నాగమణి**

బూర్గంపహాడ్, మార్చి 8, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వంలో నాడు రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో నేడు రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో మహిళలకు సముచిత స్థానం కల్పిస్తున్నారని పినపాక బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్యా సుగుణ అధ్యక్షతన ఘనంగా మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు. మహిళా సాధికారత సాధించడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ క్లిష్ట సమయంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేంతవరకు విశేష కృషి చేశారన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు, నిందలు పడ్డామని అయినా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు మేము సైతం అంటూ వెనక అడుగు వేయకుండా ముందుకు సాగామని అన్నారు. భవిష్యత్తులో మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంతో అడుగులు వేస్తున్నామన్నారు. కాంగ్రెస్ సంక్షేమ ఫలాలు పై మహిళా సంఘం నాయకులు విస్తృత ప్రచారం చేసి ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలిపి రానున్న స్థానిక ఎన్నికల్లో మహిళలను ఎక్కువ మంది నీ గెలిపించుకుంటామని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలందరికీ శాలువాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాజేశ్వరి, జిల్లా మహిళ ఆర్గనైజేషన్ సెక్రెటరీ బోడా దివ్య, మహిళా నాయకులు, మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్ ,భజన సతీష్, మంద నాగరాజు బెల్లంకొండ వాసు, చిప్పా రాజు, దాసరి సాంబ, బడే మియా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణి పాఠశాలకు ఐబీవో స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు




లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 - ప్రభాతవార్త:

అత్యున్నత విద్యా ప్రమాణాలతో నిర్దిష్టమైన ప్రమాణాలతో విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దడంలో మార్గ నిర్దేశకులుగా సుశిక్షితులైన అధ్యాపక బృందంతో రాణించినందుకు గాను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఎంపికలో అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండియన్ బ్రిలియంట్ అవార్డు వారు 2024-25 విద్యా సంవత్సరానికి గాను స్కూలాఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందజేసింది. ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్ ఈ అవార్డును అందుకున్నారు. డైరెక్టర్లు వీరేంద్ర చౌదరి, జగదీష్, సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్, రాజేంద్రప్రసాద్‌లు అభినందనలు తెలిపారు.

## డప్పుల ప్రదర్శన జయప్రదం చేద్దాం

**-కొప్పుల తిరుపతి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం కంచర్ల కమలాకర్ అధ్యక్షత శుక్రవారం జరిగింది. ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన నియోజకవర్గ కన్వీనర్ కొప్పుల తిరుపతి మాట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు అమలు చేయాలని, మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, ఎస్సీలను ఏబిసిడి గ్రూపులు గాని వర్గీకరించాలని డిమాండ్‌తో మార్చి 9న పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా భద్రాచలం నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు చర్ల ,దుమ్ముగూడెం, భద్రాచలం మూడు మండలాల మండల అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు జిల్లా నాయకులు పూర్తి బాధ్యత తో ఐక్యంగా కార్యచరణలో భాగం కావాలని పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల ఇన్చార్జిగా కంచర్ల కమలాకర్, కోఆర్డినేటర్ కొప్పుల మల్లూరులను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, అధ్యక్షురాలు కొప్పర్ల కుమారి, ఎమ్మార్పీఎస్ నాయకులు మేడ్చల్ లక్ష్మణ, రాము, సాగర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా తుర్రం రాజు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడిగా చింతగుప్ప గ్రామానికి చెందిన తుర్రం రాజును ఆ పార్టీ నియోజకవర్గం అధ్యక్షుడు కొండా చరణ్, జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ సమక్షంలో శుక్రవారం నియమించారు. ఎస్సీ ఎస్టీ బీసీలను ఐక్యం చేసి బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడని అపారమైన నమ్మకంతో మండల అధ్యక్ష బాధ్యతలు తుర్రం రాజు కు ఇచ్చామని కొండా చరణ్ అన్నారు. దుమ్ముగూడెం మండల ప్రజలు బహుజన సమాజ్ పార్టీని ఆదరించాలని భారత రాజ్యాంగ రక్షణకు ఉద్యమించాలని అనిచివేతకు గురైనటువంటి జాతులను అధికారం లోకి తీసుకురావడానికి బహుజన సమాజ్ పార్టీ తో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

## తునికాకు టెండర్లు నిర్వహించాలి

**- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డిమాండ్**

టేకులపల్లి, మార్చి 7, ప్రభాతవార్త:



ఉమ్మడి వరంగల్ ..ఖమ్మం మరియు ఇతర ఏజెన్సీ జిల్లాలలో నేటికీ తునికాకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయనందున ఆదివాసి ప్రాంత ప్రజలకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అన్ని యూనిట్లలో టెండర్లను పూర్తి చేసి సకాలంలో తునికాకు ప్రూనింగ్ పనులను చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుప్పాకుల నాగేశ్వరరావు .ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి . ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల తునికాకు సేకరణను ప్రభుత్వం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ డిమాండ్ చేస్తుందన్నారు. శుక్రవారం టేకులపల్లి లో జరిగిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యకర్తల సమావేశం నర్సింగు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూప్రభుత్వం తునికాకు సేకరణ విషయంలో సవతి తల్లి ప్రేమను చూపిస్తూ ఆదివాసి ప్రాంతాల ప్రజలకు జీవనోపాధిగా ఉన్న తునికాకు సేకరణను నేటి వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని సాకులు చెబుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ ఇతర పేద ప్రజల జీవనోపాధిని లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే టెండర్లను పూర్తి చేయించాలని. లేనియెడల ప్రభుత్వమే తునికాకు సేకరణను చేపట్టి ఆదివాసి ప్రాంతాల ప్రజలకు ఉపాధిని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. 50 ఆకుల కట్టకు 5రూపాయలు చెల్లించాలని, ఇతర పనులకు 30 శాతాన్ని అదనంగా పెంచాలని, తునికాకు సేకరణలో ప్రమాదవశాత్తు వలన మరణిస్తే 25 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, పాక్షికంగా దెబ్బలు తగిలితే 2లక్షలు చెల్లించాలని, పెండింగ్ బోనస్ ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ ,మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు .ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు భూక్య హర్ష .నాయకులు గుగులోతు రామచందర్. మేకల వినోద్ .పాయం సమ్మయ్య .పొట్టయ్య. చింతా లాలమ్మ .ధరావత్ వెంకన్న. బీక్యా బాలు .మంగిలాల్ .పడిత తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో వచ్చేదే డబుల్ ఇంజన్ సర్కార్

**- బీజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 7 - ప్రభాతవార్త:

రాబోయే రోజుల్లో తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడడం ఖాయమని అప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపి లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు కొమరయ్య, అంజిరెడ్డి విజయం సాధించడంతో శుక్రవారం లక్ష్మీదేవపల్లి మండల పరిధిలోని లోతువా గ్రామపంచాయతీలో వందరోజుల పని చేస్తున్న కూలీలతో కలిసి సంబరాలు చేసుకున్నారు అనంతరం స్వీట్లు పంచుకున్నారు ఈ సందర్భంగా మాలోత్ గాంధీ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అంది వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. ఇక ఆ పార్టీకి ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు స్థానిక ఎన్నికలలోబిజెపి ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ప్రజా పాలన వల్ల ప్రజలకు మోసమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని తెలిపారు రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, బోనస్ రైతులకు ఇప్పటికీ అందలేదని నామ మాత్రమే రైతు భరోసా రైతుబంధు రుణమాఫీ చేశారని 15 నెలలు కావస్తున్న ఇప్పటికి రైతులకు రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా కాంగ్రెస్ పార్టీ బుద్ధి తెచ్చుకుని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో జల్లారపు శ్రీనివాసరావు. కవిత. కళ్యాణి. తదితరులు పాల్గొన్నారు .

